# ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పూర్తి చేయాలి




- మంత్రులకు, ఎమ్మెల్యేలకు కేసీఆర్ ఆదేశాలు, రంగంలోకి దిగిన మంత్రులు
- నేడు రామన్నపేట మండలంలో మంత్రి హారీష్‌రావు పర్యటన

16లో...


నల్లగొండ వార్త






నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 29, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


# కాంగ్రెస్‌లో డబుల్ ట్రబుల్.!

నల్లగొండ కాంగ్రెస్‌లో టికెట్ల ఖరారు ఇబ్బందికరంగా ఉంది. ఒకే కుటుంబానికి చెందిన ముఖ్య నేతలు రెండు టికెట్లు ఆశిస్తుండటంతో హై కమాండ్ ఎలాంటి నిర్ణయంతో ముందుకెళ్లబోతుందనేది హాట్ టాపిక్‌లా మారింది.

- సీట్ల ఖరారుపై ఎడ తెగని చర్చలు
- సీనియర్లను కాదనగలరా
- ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలైతే ..?



నల్లగొండటౌన్ ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఈ ఏడాది చివరలో జరగనున్న ఎన్నికలకు తమ అభ్యర్థులను ప్రకటించిన అధికార బిఆర్ఎస్ ఊపు మీదుండగా, కాంగ్రెస్ ఇంకా దరఖాస్తుల వడబోతలోనే ఉంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న వారి నుంచి టిపిసిసి నాయకత్వం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించింది. నల్లగొండ జిల్లావ్యాప్తంగా 130 అప్లికేషన్లు అందాయి. 2లో...

# ఆగని మట్టి మాఫియా

## అడ్డుకున్న గ్రామస్తులు

- నిద్రావస్థలో రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు
- లక్షల సొమ్ము ఆర్జిస్తున్న అక్రమార్కులు

పెద్దఅడిశర్లపల్లి, ప్రభాతవార్త: పిఏపల్లి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొంత మంది ప్రభుత్వ భూములలో,ఇరిగేషన్స్ భూములలో కెనాల్ వెంబడి,రైతుల పొలాలలో ఉన్న మట్టిని అక్రమంగా తరలిస్తుండగా రోడ్లు దెబ్బ తినడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ మండల కేంద్రాన్నికి చెందిన గ్రామస్తులు బుధవారం నాడు అడ్డుకున్నారు. మండలంలో జోరుగా మట్టి మాఫియా రెచ్చిపోతోంది. మండలంలో ఉన్న విలువైన గుట్టలు మాఫియా చేతుల్లో కరిగిపోతున్నాయి.



2 లో..

# మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

- అమలుకు నోచని పెంచిన వేతనాలు
- బకాయి బిల్లుల విడుదలకు డిమాండ్
- గుర్తింపు కార్డులు ఇవ్వాలి




ప్రభాతవార్త సూర్యాపేట : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంపునకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ బోజన పథకం కార్మికులు మాత్రం కొంత మేరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యావసర వస్తువులు, కూరగాయాల ధరలు విపరీతంగా పెరిగాయి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం చెల్లించే బిల్లులు సరిపోవడం లేదు. నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండడం అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరగడం లేదని భోజన పథకం కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు బకాయి పడడంతో వడ్డీలకు తెచ్చి పథకాలు నిర్వహించాల్సి వస్తుందని వాపోతున్నారు.

వివరాలు 2 లో..

## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన : కలెక్టర్



వివరాలు 16 లో..




# మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

మొదటి పేజీ తరువాయి

బిల్లులు వచ్చిన తరువాత లాభాలు వడ్డిలకే సరిపోతుందని తమకు శ్రమ తప్ప ప్రయోజనం కల్గడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు మాసంలో మూడు రోజుల పాటు సమ్మె నిర్వహించి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ స్పందన కొరవడడంతో రాష్ట్ర, జిల్లా , మండల స్థాయిల్లో అదికారులకుగఉ సమ్మె నోటీసు ఇచ్చి గురువారం నిరవధిక సమ్మెకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమ్మెకు సిఐటియు మద్దతు ఇస్తూ కార్మికుల స మస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. 2022 మార్చి 15 న ముఖ్యమంత్రి కెసిఆర్ మధ్యాహ్న భోజన పథక కార్మికుల గౌరవ వేతనం రూ.2000 అదనంగా పెంచుతున్నట్లు శాసనసభలో ప్రకటించారు. నేటికీ పెంచిన వేతనాలకు బడ్జెట్ కేటాయించలేదని అమలుకు నోచలేదని వారు అంటున్నారు. ఇంతకు ముందు నెలకు రూ.1000 గౌరవ వేతనం చెల్లించారు. పెంచిన గౌరవవేతనంతో నెలకు రూ.3000 పొందవచ్చని ఆశించినా కార్మికులకు నిరాశే ఎదురైంది. కొత్తగా ప్రవేశపెట్టిన మెనుకు బడ్జెట్ కేటాయించాలని పెండింగ్ బిల్లులలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు. అదే విధంగా సిఐటియు పోరాట ఫలితంగా జిఒ నెం.8ను ప్రభుత్వం విడుదల చేసింది. కాని పెంచిన గౌరవ వేతనం మాత్రంనేటికీ ఇవ్వలేదు. గత ఆరు మాసాలుగా పెంచిన వేతనాలకై కార్మికులు ఎదురుచూస్తున్నారు. వారానికి మూడు రోజులు కోడిగుడ్లు అందిస్తున్నారు. పెరిగిన కోడిగుడ్ల ధరలకనుగుణంగా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో భోజన పథక నిర్వహణ కార్మికులకు భారమైంది. ప్రస్తుతం అమలు చేస్తున్న మెనుకు కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదు. పైగా కొత్త మెను ప్రవేశపెట్టడంతో కార్మికులపై మరింత భారం పడి లబోదిబోమంటున్నారు. కొత్త మెను ప్రకారం మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రి, వెజిటెబెల్ బిర్యాని, వారంలో మూడు రోజులు రాగి జావా, మూడు కోడిగుడ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాని బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెను అమలు చేయడం సాధ్యం కావడం లేదని కార్మికులు అంటున్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథక కార్మికులు పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22, సబ్‌సెక్షన్ (1) అనుగుణంగా గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగారు. మూడు రోజులు ముందుగానే అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చారు. జిఒ నెం. 8 ప్రకారం వేతనాలను ఏజెన్సీలకు చెల్లించాలని పెండింగ్ బిల్లులు ఇచ్చి కొత్త మెను సవరించాలని మధ్యాహ్న భోజన పథక నిర్వహణ అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వవద్దని గుడ్లకు అదనంగా బడ్జెట్



కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైన గ్యాస్‌కు సబ్సిడీ ఇవ్వాలని కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కొనసాగుతున్న కార్మికుల అక్రమ తొలగింపులు నిలిపివేయాలని రాజకీయ పరమైన వేధింపులు ఆపాలని కోరుతున్నారు. వంటశాలలు, వంట పాత్రలు తదితర మౌలికసదుపాయాలు కల్పించాలని కాటన్ దుస్తుల యూనిఫాం ఇవ్వాలని సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వ బీమా ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి షరతలు లేకుండా బ్యాంక్ రుణాలు ఇవ్వలని కోరుతున్నారు. ఎండ్ల తరబడి సమస్యలు ఎక్కడి వేసిన గొంగిడి అక్కడే అన్న చందంగా తయారైందని ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని ఒకవైపు కార్మికులు, మరోవైపు సిఐటియు నాయకులు విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగారు. సమావేశాలు నిర్వహించి సమ్మె ఉధృతికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నేటి నుంచి సమ్మె మరింత ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు పేర్కొన్నారు.

### కొనసాగుతున్న ఆశాకార్యకర్తల సమ్మె :

సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. ఈ నెల 25న సమ్మె ప్రారంభమైంది. నెలకు వేతనం రూ.18 వేలు చెల్లించాలని పిఎఫ్ , ఇఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు, రిటైర్మెంట్ బెనిపిట్స్ ఇవ్వాలని కోరుతున్నారు. హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రమాద బీమా రూ.5 లక్షల చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిపిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని పదోన్నతులు కల్పించాలని జాబ్‌చార్ట్ విడుదల చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని సమ్మె కొనసాగిస్తున్నారు. సిఐటియు నాయకులతో పాటు వివిధ రాజకీయ పక్షాల నాయకులు వారి సమ్మెకు సంఘీభావం తెలుపుతున్నారు.

# కాంగ్రెస్‌లో డబుల్ ట్రబుల్.!

మొదటి పేజీ తరువాయి

టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటే .. మరోవైపు ఒకే కుటుంబానికి చెందినవారు డబల్ టికెట్లు ఆశిస్తున్నారు.

### సీనియర్లను కాదనగలరా...?

ముందు నుంచి నల్లగొండ కాంగ్రెస్‌లో ఒక సంప్రదాయం కొనసాగుతు వచ్చింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఒక్కోనాయకుడి ప్రబావంలో కనీసం రెండు నియోజకవర్గాలు ఉంటూ వచా ్చయి. వీరిని కాదని అక్కడ అభ్యర్థులను ఖరారు చేయలేని పరిస్థితి ఉండేది. ఇప్పటికీ అదే పరిస్థితి కనిపిస్తోంది. చివరకు జిల్లాలోని రెండు ఎస్సీ, ఒక ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాల్లో సైతం సీనియర్ నాయకులను కాదని అభ్యర్థులను ఎంపిక చేసి ప్రకటించే సాహసం చేయలేకపోయారు. 2023 అసెంబ్లీ ఎన్నికల కోసం దరఖాస్తులు స్వీకరించినా స్థానిక సీనియర్ నాయకుల మాటను కాదనలేరన్న అభిప్రాయం ఉంది. నాగార్జునసాగర్ నుంచి సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న కె.జానారెడ్డి, ఇటు నాగార్జునసాగర్‌తోపాటు మిర్యాలగూడెం, దేవరకొండపై పట్టు ఉంది. టిపిసిసి మాజీ ఛీఫ్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ, హుజూర్‌నగర్, మాజీ మంత్రి ఆర్.దామోదర్‌రెడ్డి సూర్యపేటతోపాటు తుంగతుర్తి నియోజకవర్గాలు, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ, నకిరెకల్ అసెంబ్లీ స్థానాలపై పట్టు పెంచుకున్నారు. దివంగత సీనియర్ నాయకుడు ఉప్పునూతల పురుషోత్తంరెడ్డికి భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలపై అజమాయిషీ ఉండేది. ఆయన మరణానంతరం కొన్నాళ్ల తర్వాత ఇపుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటే అక్కడ చెల్లుబాటు అవుతుంది. ఒక్క మునుగోడు మినహా ఇలా ప్రతి సీనియర్ నాయకుని కనుసన్నల్లో రెండేసి నియోజకవర్గాలు ఉండేవి. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతుండగా ..చివరకు ఆయా పార్టీలనుంచి చేరికల విషయంలోను ఈ నాయకులను కాదనలేకపోతున్నారు.

### ఇంటికి రెండు టికెట్లు ఎలా...

తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయని భావిస్తున్న పార్టీ శ్రేణులు టికెట్లపై ఆశలు పెట్టుకున్నారు. అందుకే ఇబ్బడి ముబ్బడిగా దరఖాస్తులు చేసుకున్నారు. మరోవైపు జానారెడ్డి కుటుంబం నుంచి ఇద్దరు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబం నుంచి ఇద్దరు టికెట్లు ఆశిస్తున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి జానారెడ్డి టికెట్ కోసం దరఖాస్తు చేసుకోలేదు. కానీ ఆయన రెండవ తనయుడు జయవీర్‌రెడ్డి టికెట్ ఆశిసు ్తన్నారు. మరో వైపు జానారెడ్డి పెద్ద కొడుకు రఘువీర్‌రెడ్డి మిర్యాలగూడెం టికెట్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. అదే మాదిరిగా హుజూర్‌నగర్ నుంచి నల్లగొండ ఎంపి ఉత్తమకుమార్‌రెడ్డి, కోదాడనుంచి ఆయన సతీమణి ఎన్.పద్మావతి దరఖాస్తు చేసుకున్నారు. ఉన్న 12 సీట్లలో మూడు రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు పోతే.. మిగిలేది 9 స్థానాలు, అందులో ఒక్కొక్క కుటుంబానికి రెండేసి టికెట్లు కేటాయిస్తే 4 పోగా మిగిలేది కేవలం 5 అంటే 5 జనరల్ సీట్లు. ఇలాంటి పరి స్తితుల్లో అర్హులైన ఆశావాహులకు ఎలా అవకాశాలు కల్పిస్తారని ప్రశ్న ఎదురవుతుంది.

### ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలైతే...?

గత ఏడాది మేలో రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌లో జరిగిన ఏఐసిసి చింతర్ శిబిర్‌లో ఉదయ్‌పూర్ నవ సంకల్ప్ పేరిట విడుదల చేసిన డిక్లరేషన్‌లో కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. దీని ప్రకారం ఒకే కుటుంబానికి టికెట్లు ఇవ్వరు. ఒకవేళ అయిదేళ్లకు పైబడి పార్టీలో కొనసాగుతున్నట్లయితే వారు టికెట్‌కు అర్హులవుతారు. ఈ డిక్లరేషన్ ప్రకారం ఉత్తమ్ దంపతులు రెండు టికెట్లకు అర్హులవుతారు. ఈ లెక్కన జానారెడ్డి తనయుల్లో ఒకరికే టికెట్ వస్తుంది. ఒకవేళ జానారెడ్డికి టికెట్ కేటాయించాల్సి వస్తే ఇద్దరు కొడుకులను నిరాకరించాల్సిందే. ప్రస్తుతం ఈ అంశమే జిల్లా కాంగ్రెస్ రాజకీయాలలో చర్చనీయాంశంగా మారింది.

నల్లగొండ నియోజకవర ్గంలో కోమటిరెడ్డిని కాదని నిజంగానే కొత్తవారికి టికెట్ కేటాయించే పరిస్థితి లేకున్నా ఆయన ప్రోత్సాహంతోనేపులువురు నాయకులు దరఖాస్తు చేసుకుంటున్నట్లు చెపుతున్నారు. ఇదే తరహాలో తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా జరిగిందని, మాజీ మంత్రి ఆర్.దామోదర్‌రెడ్డి తన అనుచరులతో దరఖాస్తులు పెట్టించినట్లు అంటున్నారు. చివరకు నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరు అవుతారన్న ప్రశ్నల చుట్టూ చర్చలు జరుగుతున్నాయి.

# ఆగని మట్టి మాఫియా



మొదటి పేజీ తరువాయి

అధికారులు తగు చర్యలు తీసుకొని అక్రమ మట్టి తవ్వకాలు నిలువరించి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. మండలంలోని ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు గుట్టలు సైతం వదలకుండా సంవత్సరాల తరబడి అక్రమంగా మట్టి దందా యధేశ్చకంగా కొనసాగుతుంది. అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజల్లుతుంది. అనుమతిలేని ప్రభుత్వ స్థలాల నుంచి,రైతుల పొలాల నుండి అక్రమంగా తవ్విన మట్టిని సమీపంలోని వెంచర్లకు,ఇటుక మట్టిలకు ట్రిప్పర్‌ల సహాయంతో తరలిస్తూ అక్రమార్కులు లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటున్నారు. ట్రిప్పర్ మట్టిని సూమరుగా రూ,5000 నుంచి 15000లు తీసుకుని వెంచర్లకు, ఇటుకబట్టీల నిర్వాహకులకు రోడ్లుల నిర్మాణాలకు అమ్ముకుంటున్నారు. రాత్రి,పగలు మట్టి మాఫియా కొనసాగడంతో గ్రామ నుంచి వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారుతున్నాయి. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయం ముందు నుంచి పక్షం రోజులుగా కొనసాగుతున్న పట్టించుకునే నాధుడు లేడు, ఇట్టి విషయంలో అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడంతో అధికారుల అండదండలతో మట్టి మాఫియా కొనసాగుతుందని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచి కొనసాగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడంతో మట్టి మాఫియా మండలంలో ఇష్టానూరాజ్యంగా కొనసాగించు కుంటు ప్రభుత్వ ఆదాయన్నికి గండి కొట్టి లక్షల రూపాయలు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు, ఇప్పటికైనా సంబందించిన రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే వారిపై చర్యలు తీపుకోవాలని పలువురు కోరుతున్నారు,

## ఎమ్మెల్యే పైళ్లను కలిసిన యాదవ సంఘం ప్రతినిధులు

బీబీనగర్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

బీబీనగర్ పట్టణంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ముందు భాగంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిస్కరణ ఆహ్వాన పత్రికను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి గురువారం మండల గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం ప్రతినిధులు అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోమ్ రమేష్ కురుమ, అఖిల భారత యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ అయోధ్య, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, కో-ఆప్షన్ సభ్యులు మంగ అశోక్, జాన సత్యనారాయణ, సోమ గోపాల్, కడెం చంద్రశేఖర్, కురుమ సంఘం మండల అధ్యక్షులు సోమ ముత్యాలు తదితరులున్నారు.



## దశదిన కర్మలో పాల్గొన్న పల్లె రవికుమార్‌గౌడ్

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : ఇటీవల గుండెపోటుకు లోనై మృతి చెందిన గీత పనివారుల సంఘం అధ్యక్షులు గంగాపురం శ్రీరాములుగౌడ్ దశదిన కర్మ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, టిజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పోగుల ప్రకాష్, టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, వీరమల్ల కార్తీక్ తదితరులున్నారు.



# రహదారిని కమ్మేసిన పిచ్చిమొక్కలతో ఇబ్బందులు

**ఎదురుగా వస్తున్న వాహనాలు**

**కనిపించని వైనం**

**తరచూ ప్రమాదాలు**

**పట్టించుకోని అధికారులు**



చిట్యాలరూరల్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి -ఉరుమడ్ల రహదారికి ఇరువైపులా ముళ్లచెట్లు, ముళ్లపొదలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. ఈరోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఓవైపు మలుపులు, మరో వైపు ఏపుగా పెరిగిన ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు వెరసి ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాహనదారులు హడలిపోతున్నారు. ఈరోడ్డులో రైతులు, పలు గ్రామాల ప్రజలు ఉరుమడ్లలోని బ్యాంకు, వివిధపనుల నిమిత్తం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో ఎదరుగా వచ్చే వాహనాలు కనిపిండం లేదంటున్నారు. మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. ఈ కారణంగా తరచూ చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత రోడ్ల భవనాలశాఖ అధికారులు దృష్టి సారించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాద భరితంగా పెరిగిపోతున్న ముళ్లపొదలు, పిచ్చి మొక్కలను తొలగించి, సూచికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరతున్నారు.

**పిచ్చి మొక్కలు తొలగించి,సూచికలు ఏర్పాటు చేయాలి : బోయపల్లి వెంకన్నగౌడ్,**

చిన్నకాపర్తి నుండి ఉరుమడ్లకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర వాహన చోదకులు చిన్న చిన్న ప్రమాదాలకు గురౌతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించాలి. రోడ్డుకు ఇరువైపులా కమ్ముకున్న ముళ్లపొదలు, పిచ్చి మొక్కలను తొలగించి, సూచికల బోర్డులను ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలి.

## తాత్కాలిక ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుజాత**

నేరేడుగొమ్ము, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)

నేరేడుగొమ్ము మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో గల ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డి.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.పిజిటీ-బోటనీ-1 పోస్ట్ పిజిటి-మాథ్స్-1 పోస్ట్ పిజిటి-ఇంగ్లీష్-2 పోస్ట్ టీజీటీ-తెలుగు-1 పోస్ట్ టీజీటీ - సైన్స్-1 పోస్ట్. అక్టోబర్ 3వ తేదీలోపు దరఖాస్తులు చేసుకొని డెమో క్లాసులకు హాజరు కావాలని తెలిపారు.

## ఎట్టయ్య మృతి బాధాకరం

**కంకణాల వెంకట్‌రెడ్డి**

చింతపల్లి,28సెప్టెంబర్,(ప్రభాతవార్త):

చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇదుకుల్ల ఎట్టయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. మాల్‌లో ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఎట్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్, పూల యాదయ్య, మల్లోజు జగన్, బాదేపల్లి నిరంజన్, గ్యార పోషయ్య,మొగుతాల శంకర్, మధు, కట్కూరి నారాయణ గౌడ్, యాదయ్య, జిట్ట జగదీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుతోట నర్సింహ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

మోతె,28 సెప్టెంబర్,(ప్రభాతవార్త):



టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మామిళ్లగూడెం మసీద్ వద్ద గురువారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట నుండి ఖమ్మంకు ద్విచక్రవాహనంపై వెళుతున్న మురళి(35)ను వెనుకనుండి టిప్పర్ ఢీకొట్టడంతో మురళి అక్కడికక్కడే మృతి చెందాడు.బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్‌ను టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**యుఎస్ఎఫ్ఐ**

దేవరకొండ,28సెప్టెంబర్,(ప్రభాతవార్త):



నేటి తరం యువత భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని యుఎస్ఎఫ్ నాయకులు అన్నారు. వారి ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలను దేవరకొండ పట్టణంలోని డిఎన్‌టి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాలమూరి పరుశురాం మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశంకోసం ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అన్నారు.బ్రిటిష్‌వారిని గడగడలాడించిన గొప్ప వీరుడు అని కొనియాడారు. నేటి తరం యువత ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల కోసం ముందుకు నడవాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు గూగుల్ బాలాజి నాయక్, పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ సొహన్,రాజేష్, ప్రభుదాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వారంలో ఘనంగా విఘ్నేశ్వరుడి శోభాయాత్ర

మోతె,28 సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని సర్వారం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండ పాలలో విఘ్నేశ్వరుడికి భక్తులు తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి గురువారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో అత్యధికంగా లడ్డూవేలంపాట నిర్వహించగా,51వేల 116 రూపాయలకు గ్రామానికి చెందిన ఉప్పుల చంద్రబాబు లడ్డూను కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మండల నాయకులు మిక్కిలినేని సతీష్‌బాబు,సొసైటీవైస్ చైర్మన్ పల్సా మల్సూర్,మండల అధ్యక్షులు షేక్ జానీ పాషా, ఎంపిటిసి మేకల ఉపేంద్ర శ్రీనివాస్, మాజి సర్పంచ్ గురు కృష్ణ, రమేష్, శ్రీధర్, విఘ్నేశ్వర కమిటి సభ్యులు,గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సిపిఐ

చింతపల్లి,28సెప్టెంబర్,(ప్రభాతవార్త):



గత 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారంనాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు.కనీస వేతనం 26వేలు, పెన్షన్, ఈఎస్ఐ, ఇతర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి శేఖరాచారి, సిపిఐ మండల కమిటి సభ్యులు విజమూరి నరసింహ, శంకర్ సైదులు, శ్రీకాంత్, అంగన్వాడీలు రమాదేవి, యాదమ్మ, వెంకటమ్మ, జ్యోతి, అంజలి, పద్మ, శాంతకుమారి, సరిత, వీణ,అలివేలు, స్వరాజ్యం, స్వర్ణ, సరస్వతి, ధనలక్ష్మి, భారతి, శారద ఎల్లమ్మ, బక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

చింతపల్లి,28 సెప్టెంబర్,(ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులకు కనీస వేతనం18వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మెలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 18వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ , పిఎఫ్,గుర్తింపు కార్డులు, వంట గ్యాస్, వంట గదులు,తదితర సౌకర్యాలు కల్పించాలని,గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రతి పిల్లవాడికి పౌష్టికాహారం అందించడానికి 25రూపాయలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐటియుసి మండల అధ్యక్ష,కార్యదర్శులు శేఖరాచారి ,మాదుగుల సైదులు, సిపిఐ నాయకులు విజమూరు నరసింహ, శంకర్, సైదులు, కార్మికులు,సైదమ్మ ,రాములమ్మ, పార్వతమ్మ, జయమ్మ,జంగమ్మ, అలివేలు, వెంకటమ్మ, రామేశ్వరమ్మ,అంజమ్మ, సుమిత్ర,స్వాతి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ బయ్యనగారి సునీల్ కుమార్ బి.జి.సునీల్ కుమార్ S/o దత్తూరావు, H.No.10-3/43/3, వాజ్‌పేయి రోడ్డు. R.L.నగర్, రాంపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి అను నేను బయ్యన్నగారి సునీల్ కుమార్ శర్మగా పేరు మార్చుకుంటున్నాను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SANA College of Pharmacy
(Private Unaided Minority Institution)
(Approved by AICTE, PCI - New Delhi & Affiliated to JNTUH, Hyd.)
KODAD - 508206, Suryapet Dist. email : sanaftkdd@gmail.com

Admission Notifitation -M.pharmacy Category 'B' Seats for -2023-24

Candidate seeking admission into the following M.Pharmacy .Courses under Category 'B' Seats for the academic year 2023-24 should apply in the prescribed application form which is available along with detailed instructions on the college website : www.sanacop.in

| Sl No. | M.Pharmacy Specialization | Intake | Category-B seats |
|---|---|---|---|
| 1. | Pharmaceutics | 15 | 4 |
| 2. | Pharmaceutical Analysis | 15 | 4 |
| 3. | Pharmaceutical Chemistry | 15 | 4 |
| 4. | Pharmacology | 15 | 4 |
| 5. | Pharmaceutical Regulatory Affairs | 15 | 4 |
| 6. | Pharmaceutical Technology | 15 | 4 |
| 7. | Industrial Pharmacy | 15 | 4 |

The application can be submitted college office . The Last date for submission of filled in application along with relevant Certificates and Documents is 5:00 PM of 30.9.2023. The application Registration Fee Rs. 500 (Non Refundable) is also paid online. The Tution Fee Payable is Rs. 1,10,000/- Per annum. the seats will be filled as rule of the GOVT.of Telangana and guidelines of the competent authority.

ContactNo :8919584530, 9059280222,9000028281-Principal

SANA ENGINEERING COLLEGE
(Private Unaided Minority Institution)
(Approved by AICTE New Delhi & Affiliated to JNTUH, Hyd.)
KODAD-508206, Suryapet Dist. Email : sanam8kdd@gmail.com

Admission Notification -MBA Category 'B' Seats for -2023-24

Candidate seeking admission into the following MBA .Courses under Category 'B' Seats for the academic year 2023-24 should apply in the prescribed application form which is available along with detailed instructions on the college website : www.sanaeng.in

| Sl No. | Course | Intake | Category-B seats |
|---|---|---|---|
| 1. | MBA | 60 | 18 |

The application can be submitted college office . The Last date for submission of filled in application along with relevant Certificates and Documents is 5:00 PM of 05.10.2023. The application Registration Fee Rs. 500 (Non Refundable).The Tution Fee Payable is Rs. 58,000/- Per annum. the seats will be filled as rule of the GOVT.of Telangana and guidelines of the competentauthority.

CONTACT No : 9989933786, 8106388234 -Principal

కోదాడ వార్త



# మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం

**-ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

కోదాడ రూరల్ ప్రభాతవార్త: సమాజంలో మానవతా విలువలు పెంపొంది ంచడానికి కృషి చేసిన మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని, ఆయన బోధనలు అనుసరణీ యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రతిభ బ్లూమ్ ఇన్నోవేటివ్ హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నల్గొండ సూర్యాపేట రెడ్ క్రాస్ సొసైటీల సౌజన్యంతో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. సమాజం లో ఎవరు ఆకలితో ఉండవద్దని, తాను తింటు న్న దాంట్లో కొంత పరులకు ఇవ్వాలని మహ మ్మద్ ప్రవక్త బోధించిన సిద్ధాంతం ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. పరోపకారమే మానవధర్మ మన్నారు. ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు మానవీయ విలువలను పెంపొంది స్తాయన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాదున్ నబీ పర్వదినం రోజున పాఠశాల యాజమాన్యం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయ డానికి వచ్చిన యువకులను ఆయన అభినంది ంచారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. ఈ సందర్భంగా 100 మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా అబ్దుల్ ఖాదిర్ రాశాదీ, ముఫ్త్ అబ్దుల్ ఖాదిర్, ఎంఈఓ సలీం షరీఫ్, కౌన్సిలర్ షఫీ, ప్రిన్సిపాల్ సులేమాన్, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పితామహుడికి ఘన నివాళి



అనంతగిరి ప్రభాతవార్త: వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు పితామహుడైన మొన్కొంబు సాంబశివన్ స్వామినాథన్ మరణం భారతదేశ మంచి శాస్త్రవేత్తను కోల్పోయిందని సిసి ఆర్ జిల్లా ప్రతినిధి గద్దె రాంబాబు అన్నారు. భారత వ్యవసాయ రంగంలో అతి తక్కువ ఉత్పాదకత ఉండి ఆకలి పేదరికం విలయతాండవం చేస్తున్న సమయంలో వ్యవసాయ రంగంలో నూతన విధానానికి శ్రీకారం చుట్టి లాభదాయకమైన వ్యవసాయాన్ని పరిశ్రమగా మలచడంలో చేసిన కృషి స్లాఘనీయమన్నారు. స్వామినాథన్ ప్రాథమిక అనువర్తిత మొక్కల పెంపకం వ్యవసాయ పరిశోధన అభివృద్ధి సహజవనుల పరిరక్షణ వంటి సమస్యలకు పరిష్కారం చూపడంలో తన వంతు కృషి చేశారని కొనియాడారు. స్వామినాథన్ ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు.

## ప్రజల గుండెల్లో మా స్థానాన్ని ఎవ్వరూ తొలగించలేరు

**-వట్టే రేణుక యాదవ్**



సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త: సూర్యాపేట మండల పరిధిలోని గాంధీనగర్‌లో గల వట్టే జానయ్య యాదవ్ నివాసంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 13వవ వార్డు కౌన్సిలర్ రేణుక మాట్లాడుతూ.. ప్రజలు మాపై పెట్టుకున్న అభిమానాన్ని ఎవరు తొలగించలేరని, మమ్ములను రాజకీయంగా ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా కూడా సూర్యాపేట ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి కట్టుబడి ఉంటామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుండి వట్టే జానయ్య యాదవ్ ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్నారని ఆమె అన్నారు. తదనంతరం జానయ్య పుట్టినరోజు సందర్భంగా ఏరియా హాస్పిటల్‌లో రోగులకు, అపూర్వ బధిరుల పాఠశాల మానసిక దివ్యాంగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ, జానయ్య యాదవ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో అన్నదానం



నడిగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

వినాయకచవితి వేడుకల్లో భాగంగా మండలంలోని బృందావనపురం గ్రామంలో శ్రీ రామాలయ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్ పుట్టా రమేష్‌గౌడ్, ఎంపిటిసి గోలినునిత వెంకటేశ్వర్లు తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. అదే విధంగా మహాగణపతి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా ఎస్ఐ ఎం.ఏడుకొండలు ప్రారంభించారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## విద్యుదాఘాతానికి ఆపరేటర్ మృతి

నడిగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో విద్యుదాఘాతానికి గురై ఆపరేటర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం సంఘటనా పూర్వపరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నెమ్మది సుధాకర్ (40) మునగాల మండల రేపాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. స్వగ్రామమైన తెల్లబెల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులో భాగంగా విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారుల అనుమతి తీసుకొని విద్యుత్ స్తంభం ఎక్కి గురువారం మరమ్మతులు చేపట్టారు. ప్రమాదవశాత్తు జరిగిన విద్యుదాఘాతానికి సుధాకర్ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాన్స్‌కో ఎఈ సైదా గ్రామసర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, సిబ్బంది సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త: లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సూర్యాపేట మండల పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మహంకాళి వెంకన్న(44) ఆర్ఎంపీ డాక్టర్‌గా జాజిరెడ్డిగూడెం మండలం కుంచమర్తి గ్రామంలో జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం రాత్రి తన మోటార్ సైకిల్‌పై సూర్యాపేట నుండి కొంచెం మృతి గ్రామానికి వెళ్తుండగా మార్గం మధ్యలో గాంధీనగర్ బస్ స్టాప్ వద్ద ఎదురుగా వస్తున్న టీఎస్ 29 టీ 9848 లారీ అతివేగంగా, అజాగ్రత్తగా మోటార్ సైకిల్‌ను ఢీకొనడం జరిగింది. ప్రమాదంలో వెంకన్నకు తీవ్ర గాయాలు కాగా సూర్యాపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించారని వైద్యులు నిర్ధారించారు. వెంకన్నకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అర్పిల వేతనం పెంపు పట్ల హర్షం వ్యక్తం



కోదాడ రూరల్ ప్రభాతవార్త: మెప్మాలో పనిచేస్తున్న ఆర్పిలకు గౌరవ వేతనం రూ.4వేలు నుంచి రూ.6వేలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు శ్రమకు తగ్గట్టుగా వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. అర్పిలు వారి శ్రమకు తగ్గ వేతనం రాకపోయినప్పటికీ సేవా దృక్పథంతో పట్టణంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా నిరంతరం ఆర్పీలు కృషి చేస్తున్నారని, ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అర్పిలు కెజ్జమ్మ, గిరిజా, నాగమణి, అరుణ, రాణి, అఖిల, సాయమ్మ, జయలక్ష్మి, సుష్మా, సునీత, సైదమ్మ, సుహాసిని, రాణి, అనసూర్య, మాణిక్యం, మధురిమ, అర్చన, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుని బేషరతుగా విడుదల చేయాలి

అనంతగిరి ప్రభాతవార్త: స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రం అనంతగిరిలో మాట్లాడుతూ.. కనీసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని కూడా ఏదో తెలియని పరిస్థితులలో ఆ రాష్ట్ర ప్రజలు ఉన్నారని తెలిపారు. అక్రమ కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడన్నారు. ఇప్పటికైనా నారా చంద్రబాబు నాయుడికి క్షమాపణ చెప్పి బేషరతుగా విడుదల చేయాలన్నారు. లేని యెడలవచ్చే శాసనసభ ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## గణనాథులకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల



చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రాంనగర్‌లో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గురువారం 10వ రోజు పూజల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చెవ్వగోని వెంకటేశంగౌడ్, చెరుక అశోక్, తూర్పునూరి లింగస్వామి, కక్లం నాగరాజు, చెవ్వగోని ఇస్తారి యాదమ్మ, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, ఎండి.బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, ఊడుగు మల్లేశంగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, అన్నమోని గోవిందరాజు, ఢిల్లీ మాధవరెడ్డి, ఉష్కాగుల వెంకటేశం, టి.బాబు, చెవ్వగోని గణేష్, చర్ల కృష్ణ, సరిత, చెరుకు రాకేష్ తదితరులున్నారు.

# రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుఖాయం

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల యాదయ్య, దొడ్డి వెంకన్న, ఒర్సు శంకర్, గుండెబోయిన మహేష్, తోటకూరి సైదులు, తెల్సూరి లింగయ్యయాదవ్‌లతో పాటు సుమారు 100 కుటుంబాలకు చెందిన వారు బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుంటోజు యాదగిరి, ముద్దసాని వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోచేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు,రైతు వేదికలను నిర్మించడంతో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రతీ పంచాయతీకి అధిక నిధులు కేటాయిస్తూ, ప్రతి పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.రైతులకు రైతుబంధు, రైతుబీమా, పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు,బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్లు అందజేస్తుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది తిరుమలయ్య, తోటకూరి లింగస్వామి,చేకూరి బాబురావు భవాని, తోటకూరి లక్ష్మమ్మ, తెల్సూరి లింగయ్య, సుగుణమ్మ, గుండెపూరి చంద్రయ్య పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప అభ్యుదయ కవి జాషువ

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 28:



ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప అభ్యుదయ కవి గుర్రం జాషువ అని పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా సైదులురావుగౌతమ్ అన్నారు. గురువారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో గుర్రం జాషువ 128వ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జాషువ రచనలు సామాజిక దురాచాల నిర్మూలనకు, మూఢ నమ్మకాలను పారద్రోలి జ్ఞాన సమాజ నిర్మాణానికి, ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి ఎంతగానో దోహదం చేశాయని సమాజంలో అందరూ సమానమనే అన్న భావనను కలిగించాయని, మహిళల పట్ల వివక్షత లేకుండా వారిని అన్ని విధాల చైతన్యం చేసేందుకు సమ సమాజ నిర్మాణంలో వారికి స్వేచ్ఛను కలిపించి భాగస్వాములను చేసేందుకు ఉపయోగపడ్డాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జేరిపోతుల లక్ష్మి, దారావత్ సోనీ, మెగావత్ మంగమ్మ, పబ్బతి అంజనేయస్వామి యూత్ సభ్యులు మెగావత్ రాంచందర్, రవీందర్‌నాయక్, శ్రీకాంత్, కొండా సతీష్, అంజినాయక్, తరుణ్, అరవింద్, విష్ణు, రాకేష్, నాగశంకర్, చందర్, బిక్షా, చరణ్, అనిల్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికులు ఉద్యమించాలి

కట్టంగూర్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనం పెండింగ్ బిల్లుల కొరకై మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఉద్యమించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ అన్నారు. గురువారం కట్టంగూరు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన పథకం భోజన కార్మికుల సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు ఇప్పుడు ఇచ్చే వేతనానికి అదనంగా రూ. 2వేలు పెంచుతున్నట్లు తెలంగాణ సిఎం ప్రకటించి 18 నెలలు దాటినప్పటికిని ఇంతవరకు అతీగతీలేదని,ప్రకటించిన నాటినుండి ఏరియస్‌తో సహా కలిపి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ గుర్తింపు కార్డులు పిఎఫ్ఎస్సీ సౌకర్యము కనీస వేతనము కాటన్ దుస్తుల యూనిఫామ్ వంటకు సరిపడా గ్యాస్‌ను పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు అడ్వాన్సు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంకణాల శోభ, మాచర్ల యాదమ్మ, కొప్పు మంగమ్మ, గుండ్ల సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



షిర్డీసాయిబాబా జన్మదిన వేడుకలను చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూజారి సాయినాథుడిని ప్రత్యేకంగా అలంకరించి,పూజలు నిర్వహించారు. భక్తులుబాబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సాయిబాబా ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వట్టిమర్తి గ్రామంలో వీధుల్లో ఊరేగించారు.సాయిబాబాను కీర్తిస్తూ పాటలు పాడుతూ,మహిళలు కోలాటాన్ని ప్రదర్శించడంతో ఆప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో సాయిరుత్విక్ రమణమూర్తి,బాబా సేవకులు శకుంతల, అనురాగ్, గోపాల్, వకుల,నర్మద, వాణి, లక్ష్మీ, దుర్గ, శకుంతల,హైమా, శ్రీనివాస్, రవి వేణుమాధవ్, భక్తులు పాల్గొన్నారు.

## నేడు నకిరేకల్‌లో జరిగే మంత్రుల సభను విజయవంతం చేయాలి

కట్టంగూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



నకిరేకల్ నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలు హాజరుకానున్నారని, వారి పర్యటనను పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంటకు మంత్రులు మండలంలోని అయిటిపాములలో రూ.100కోట్లతో నిర్మించనున్న లిఫ్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారని, ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు ఆయా గ్రామాల నుంచి బైక్ ర్యాలీగా కట్టంగూర్‌కు చేరుకుని అక్కడి నుంచి శంకుస్థాపన జరిగే అయిటిపాములకు వెళ్లాలని, తిరిగి నకిరేకల్‌కు హాజరుకావాలన్నారు. అదేవిధంగా శుక్రవారం నియోజకవర్గంలోని పలు ప్రారంభోత్సవాల అనంతరం మధ్యాహ్నం నకిరేకల్‌లోని మినీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఏడుకొండలు కోరారు.ఈ సభలో రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు,గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు పాల్గొనున్నందు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరుకావాలని ఊట్కూరి ఏడుకొండలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## జెల్లా యశ్వంత్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే: రవిందర్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్28,ప్రభాతవార్త:

పిఏపల్లి మండల కేంద్రాన్నికి చెందిన జెల్లా బుచ్చయ్య కొడుకు జెల్లా యశ్వంత్ మృతి బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు,బుధవారం నాడు ఆయన జెల్ల యశ్వంత్ మృతదేహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ వెల్గూరి వల్లపురెడ్డి,స్థానిక సర్పంచ్ గోర్లసైదమ్మశ్రీనివాస్,బీఆర్ఎస్ మండల ప్రదానకార్యదర్శి తోటకూరి పరమేష్,టీసీసెల్ మండల అద్యకులు బోద్దుపల్లి మహేందర్, తేరా మణిపాల్‌రెడ్డి,జెల్ల వెంకటేశ్వర్లు,పిల్లి రామయ్య, పాల్వాయి రంగారెడ్డి,బొల్లిగోర్ల కొండల్,రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ శోభయాత్ర

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 28:



హాలియా మున్సిపాలిటీలోని గణేష్ నగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శోభాయాత్రలో కల్చర్ యాక్టివిటీస్‌లో పాల్గొన్న మహిళలకు బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు రామాంజిరెడ్డి, కలకుంట్ల బ్రహ్మాచారి, కిరణ్‌రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదగిరి, గార్లపాటి మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 28:



అనుముల మండలం పంగవాని కుంట గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధున్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన గణనాధుని వద్ద గ్రామస్థులు, యువకలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. అనంతరం కమిటీ నిర్వాహకులు పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ తేరా రంగారెడ్డి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, తుమ్మలూరి వెంకట్‌రెడ్డి, తేరా అఖిల్‌రెడ్డి, వీవీఎస్ ప్రసాద్, పలరెడ్డి లక్ష్మారెడ్డి, అనుముల కోటేష్, శివానందరెడ్డి, ఈదయ్య, కొత్తపల్లి సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీష్, గాలి నరేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, మోహన్‌పాషా, షేక్ రఫీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- రమేష్ నాయక్**

దేవరకొండ, 28సెప్టెంబర్, ప్రభాతవార్త:



దేవరకొండలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 18వ రోజుకు చేరుకుంది.

సమ్మెకు రమావత్ రమేష్ నాయక్ మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పట్టించు కోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. వాకి కనీస సౌకర్యాలు కల్పించాలని ,సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా పట్టించుకో వడం లేదని ,అత్యధిక పనిభారాలు మోపి చాలీచాలని వేతనాలు అందిస్తున్నా రన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల బిఎస్పీ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు, టీచర్లు, ఏఐటియుసి నాయకులు మహ్మద్ ఇమ్రాన్, మంగు నాయక్, దత్తు నాయక్, స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా అంగ న్వాడీలు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేవరకొండలో అంగ న్వాడీలు ర్యాలి నిర్వహించి మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి సమ్మెలో పాల్గొని అంగన్వాడీలు న్యాయమైన సమ్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, కోశాధికారి వెంకట్‌రాములు, కార్యదర్శి మల్లయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ నాయకులు, అంగన్వాడీ టీచర్‌లు ,ఆయాలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

చిట్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ రాష్ట్రమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలతో కలిసి పట్టణంలో పలు కుల సంఘా భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముచ్చటగా మూవసారి కేసిఆర్‌ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తనను మరోసారి టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మంత్రి కెటిఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్తున్నానని తెలిపారు. మున్సిపాలిటీలో ఒకేరోజు యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణం, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌నిర్మాణం ఎస్టీ కమిటీ హాల్ నిర్మాణం, గ్రామీణ వైద్యుల యూనియన్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్యయాదవ్, గ్రంథాలయ జిల్లా అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున రెడ్డి, ఎంపిపి కొలను సునీత, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఉప్పల రెడ్డి, కౌన్సిలర్‌లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట శిలా సత్యనారాయణ, సాగర్ల గోవర్ధన్, ఆవుల ఐలయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీ 10వ వార్డు నందు గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఫ్రెండ్స్ యూత్ ఆహ్వానం మేరకు మహాఅన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ ఫ్రెండ్స్ యూత్ నాయకులు, నేతలతో కలిసి మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్థన్‌రెడ్డి, మాజీ వైస్ యంపిపి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగేండ్ల కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు అనూష, విజయ్‌రెడ్డి సుధీర్, హజ్రత్, కిరణ్, సునీల్, మహేష్, రియాజ్, రాఘవ, శ్రీను, మౌలాలి, సుదర్శన్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీష్, గాలి నరేందర్‌రెడ్డి, రఫీ, రవి, లక్ష్మయ్య, మోహిన్ పాషా, పల్‌రెడ్డి, శివ, శంకర్, మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

చిట్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా 12వ ఆరాధన దినోత్సవం సందర్భంగా సత్యసాయి సేవా సభ్యులు పులిహోర ప్యాకెట్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషంట్ సైదాబి, వృద్దురాలైన లక్ష్మమ్మలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు. రెండవ వార్డు కౌన్సిలర్ కోనేటి కృష్ణ, సంస్థ సభ్యులు మేడిశెట్టి అంజయ్య, మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి, ఏళ్ళ జ్యోతి, సువర్ణ, జయ, స్పందన తదితరులు ఉన్నారు.

## ఎల్వోసి అందజేత

**-ఎంపిపి శ్వేత రవీందర్‌రెడ్డి**

నాంపల్లి, 28సెప్టెంబర్, ప్రభాతవార్త:



నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన పసుపుల చిలకయ్యకు సిఎంసహాయ నిధినుండి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన మూడు లక్షల రూపాయల ఎల్వోసి పత్రాలను నాంపల్లి మండల ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి గురువారం లబ్దిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో సిఎం సహాయనిధి ఆపద్భందువులా ఆదుకుందని ఈ సందర్భంగా లబ్దిదారుడి కుటుంబ సభ్యులు అన్నారు. ఇందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి శ్వేతా రవీందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, పెద్దాపురం గ్రామ సర్పంచ్ జెల్లెల యాదమ్మ సైదులు, బిఆర్ఎస్ నాయకులు సైదులు, కడారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ స్వామినాథన్ కన్నుమూత

కేతేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెస్ స్వామినాథన్ హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ కన్నుమూయటం చాలా భాదకరం. 98 సంవత్సరాలు వయస్సు ఉన్న ఈయన గురువారం ఉదయం 11 గంటలకు చెన్నైలో తుది శ్వాస విడిచారు. ఆహార వృద్ధిలో బారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఈయన ఎంతో కృషి చేశారు. తన పరిశోధనలతో మేలైన గోధుమ వరి వంగడాలను సృష్టించి ప్రపంచ ఆకలి తీర్చారు. ఈయనకు అనేక పురస్కారాలు పద్మశ్రీ, పద్మవిభూషణ్, పద్మభూషణ్ రామన్ మెగసెసె లాంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. ఇతని కృషి వలన ప్రపంచ పేదలకు ఆకలి తీర్చిన పితామహుడు ఇతని ఘనంగా కిసాన్ కాగ్రెస్ తరపున నివాళులర్పించారు.

నల్లగొండ వార్త

# గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యం

**-జెడ్పీటిసి సురేందర్‌రెడ్డి**

మర్రిగూడ, 28సెప్టెంబర్, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శివన్నగూడెం గ్రామంలో జెడ్పీటిసి నిధులు లక్షా 75వేల రూపాయల వ్యయంతో పైపులైన్ పనులను ఆయన ప్రారంభించారు. అదేవిదంగా స్మశానవాటిక, డంపింగ్ యార్డుల అభివృద్ధి ప్రాతాంలకు తన నిధులతో పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరంగ్రామాలలో ఆసరాఫించన్, కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ ,24 గంటల ఉచిత విద్యుత్ తదితర పథకాలతో లబ్దిదారులు ఆనందంగా ఉన్నారని, సిఎం కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వెన్నుదన్నుగా ఉన్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డి, ఎంపిటిసి మమతా గోపాల్, వార్డు మెంబర్లు బొడ్డు రవి, బండి యాదయ్య, సంకబుడ్డి రమేష్, జాల వెంకటేష్, దీప, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, నరసింహ, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడుగా కొల్కులపల్లి గణేష్

మర్రిగూడ, 28సెప్టెంబర్, ప్రభాతవార్త:



మండలంలోని తిరుగండ్ల పల్లి గ్రామానికి చెందిన కొలుకులపల్లి గణేష్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ మండల ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్య క్షులు బల్మూరి వెంకన్న , మనుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్లెం జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు ముద్దం నరసింహ, ఎన్ఎస్‌యుఐ నాయకులకు ఈ సందర్భంగా గణేష్ కతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ లడ్డూ లక్షా వెయ్యి 116

**-వేలంపాటలో దక్కించుకున్న కొత్తపాటి సతీష్**

చండూరు, 28సెప్టెంబర్, ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్బంగా గురువారం స్థానిక శివాజినగర్‌లో జరిగిన గణేష్ లడ్డూ వేలం పాటలో లయన్స్‌క్లబ్ చండూరు మండల సేవ అధ్య క్షులు కొత్తపాటి సతీష్ దంపతులు లక్ష వెయ్యి 116 రూపాయలకు దక్కించుకు న్నారు. ఆ భగవంతుడి ఆశిస్సు లతో అందరూ సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# పెంచిన వేతనాలు ఏరియార్స్‌తో సహా చెల్లించాలి

**-సిఐటియు**

తిప్పర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:




మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తిలో ఎంఈఓ ఆఫీస్ ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెను గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 మార్చిలో ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2వేలు వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికి అమలు చేయలేదని అన్నారు.తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మూడు రోజుల టోకెన్ సమ్మె చేసిన సందర్భంగా 2023 జులైలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కమీషనర్ కరుణ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు పెంచుతున్నామని మరోసారి ప్రకటించారు. జీవో నెంబర్ 8 విడుదల చేస్తూ పెంచిన రూ. 2వేలు వేతనం నేటి నుండి అమలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితమైందని నేటికి అవి ఇవ్వలేదని అన్నారు. అతి తక్కువ పెంచిన రెండువేలతో కలిసి నెలకు రూ.3వేల వేతనంతో ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని అవసరమైన చోట వంట సామగ్రి, సబ్సిడీపై గ్యాస్, కాటన్ యూనిఫామ్స్, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే మధ్యాహ్న భోజనకార్మికుల వేతనాలు పెంపు ఇతర సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి పోలగాని యాదమ్మ, నిర్మల, కళమ్మ, రుతమ్మ, స్వప్న, పద్మ, వెంకటమనమ, మల్లమ్మ, బుచ్చమ్మ, సత్తెమ్మ, రేణుకా సైదమ్మ, మల్లమ్మ, కౌసల్య, అనసూర్య, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం రక్షణ కల్పించి మాకు న్యాయం చేయండి

నకిరేకల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

రోడ్డు విస్తరణకు మేము అడ్డంకి కాదు. వ్యతిరేకము కాదు.కానీ ఉత్తర్వులను అనుసరించి మాకు న్యాయం చేసి విస్తరించండి అని మార్కెట్ రోడ్డు కాలనీ వాసులు జిల్లా కలెక్టర్‌కి, జిల్లా ఎస్పికి, మున్సిపాలిటీ కమీషనర్ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందించనైనది. చట్ట ప్రకారం మాకు రక్షణ కల్పించి మా ఇండ్లను కూల్చకుండా కాపాడాలని నకిరేకల్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్, సిఐకి పిటీషన్ ఇవ్వనైనది. హైకోర్టు ఆర్డర్ కాపీ ఐ.ఏ.నెం. 1/2023 ఇన్ డబ్ల్యూపి నెం. 26817 / 2023 ప్రకారం చట్టం ప్రకారం ప్రొసిడింగ్స్ పాటించకుండా దౌర్జన్యంగా చేస్తున్న ఒత్తిడి వల్ల మేము అభద్రతా భావంలో ఉన్నాం. నకిరేకల్ పహాణి నక్షలో లేని మా వీధి గుండా దారి ఇస్తున్న సందర్భంలో చట్ట ప్రకారం ప్రొసిడింగ్స్ పాటించకుండా దౌర్జన్యంగా చేస్తున్న ఒత్తిడి వల్ల మేము అభద్రతాభావంతో ఉన్నాం. ఈవీధిలో



కొన్ని రోజులుగా బుల్డోజర్లు నిలిపి, కాలనీ వాసులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇట్టి చర్యలు ఆపాలని కోరుకుంటు న్నాం. కోర్టు తీర్పుకు అనుకూలంగా రోడ్డు విస్తరణ చేసి, మాకు న్యాయం చేయండని మార్కెట్ రోడ్డు వాసులు కోరుతున్నారు.

# వివేకానంద నగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



వివేకానంద నగర్‌లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రకు ముందు వివేకానంద నగర్‌లోని సీతారామంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో పాటు శోభాయాత్రలో నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన శోభయాత్రను అత్యంత భక్తి శ్రద్దల మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. మిగిలిన ప్రాంతాలలో సైతం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని స్నేహ పూర్వక భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, సిద్దు, మహేందర్, యాట మధు, సైదాచారి, సంతు, వివేకానంద నగర్, యువక మండలి సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జీపు జాతాను జయప్రదం చేయండి

చౌటుప్పల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆద్వర్యంలో నిర్వహించే జీపు జాతాను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జీపు జాతా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరీ, దోనూరి నిర్మల, కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ, దొడ్డి అండాలు, ఎండి.రేష్మా తదితరులున్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కెసిఆర్‌దే

**- ఎమ్మెల్యే నోముల భగత్**

గుర్రంపోడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు నోముల భగత్ అన్నారు. గురువారం మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదోరకంగా ఆర్థికంగా బలోపేతం చెందడానికి రైతు భీమా రైతుబంధు, ఆసరా ఫించన్, కళ్యాణ లక్ష్మి, బిసిబంధు, దళిత బంధు, గృహలక్ష్మి, వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధికి నోచుకొని గ్రామాలకు సిసి రోడ్లు వైకుంఠ ద్వామాలను రైతు వేదికలను పల్లె ప్రకృతి వనాల క్రీడా ప్రాంగణం లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినా ఘనత కెసిఆర్ దే అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మండలంలోని పల్లె అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసినారు. గుర్రంపోడ్ ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, ధనుంజయ, గజ్జల చెన్నారెడ్డి, తదితరులు పాల్గన్నారు.

# మండలంలో గణేష్ నిమజ్జనం

నడిగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలకేంద్రమైన నడిగూడెం, చుట్టపక్కల గ్రామాల్లో పలు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలకు గురువారం నిమజ్జనం చేశారు. బృందా వనపురం, రామాపురం, రత్నవంరం, సిరిపురం, రామచంద్రాపురం,తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించి నినాదాలు చేస్తూ సాగర్ ఎడమకాల్వ, పాలేరు రిజార్వాయర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.




# వినాయకుడి శోభయాత్రలో పాల్గొన్న సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:

చిట్యాల పట్టణంలో 10వ వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్రలో తెలంగాణ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా శోభయాత్ర జరుపుకోవాలని కోరారు. అనంతరం కమిటి సభ్యులు సంజయ్ దాస్ గౌడ్‌ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తీగల శివ, పెరుమాళ్ళ ప్రదీప్, పంగ రెక్క ప్రణయ్, తీగల పవన్, బొప్పని సునీల్, ఈసం రాజు తదితరులు పాల్గొన్నారు

# 24 గంటల కరెంటు ఉత్తిదే

**-కుందూరు జైవీర్‌రెడ్డి**

గుర్రంపోడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



రైతులకు ప్రభుత్వం 24గంటల కరెంటు ఇస్తామంటున్న మాట ఉత్తిదే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం గుర్రంపోడ్ మండల కొప్పోల్‌లోని సబ్ స్టేషన్‌ని సందర్శించిన ఆయన లాగ్ బుక్‌లను పరిశీలించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు 3పేస్ కరెంటు లేకపోవడంతో విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాటలు చెబుతూ రైతుల్ని మోసం చేస్తుందని వరిషేలు, పొట్టకి వచ్చేదశలో కరెంటు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న జైవీర్‌రెడ్డి స్పందించి అధికారులతో కోతలు లేని కరెంటు ఇవ్వాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, కాటేపల్లిరాధాకృష్ణ, వడ్డెగోని యాదగిరిగౌడ్, మండల అధ్యక్షులు సర్వయ్య,వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీష్‌రెడ్డి, మేడి వెంకన్న, బొమ్ము శ్రీనివాస్, కొత్త నాగరాజు, మారపాక కాషయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

వివేకానంద నగర్‌లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రకు ముందు వివేకానంద నగర్‌లోని సీతారామంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో పాటు శోభాయాత్రలో నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన శోభయాత్రను అత్యంత భక్తి శ్రద్దల మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. మిగిలిన ప్రాంతాలలో సైతం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని స్నేహ పూర్వక భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, సిద్దు, మహేందర్, యాట మధు, సైదాచారి, సంతు, వివేకానంద నగర్, యువక మండలి సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం







**ప్రభాతవార్త సూర్యాపేట :** వినాయక చవితి వేడుకల్లో భాగంగా గురువారం జిల్లాలోని పలు మండలాల్లో నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి, చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాల్లోని పలు గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. అదే విధంగా కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం, చిలుకూరు, అనంతగిరి, మోతె మండలాల్లోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు జరిగాయి. ట్రాక్టర్లపై వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి భారీఊరేగింపులు నిర్వహించారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి నిమజ్జనానికి తరలివెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లడ్డుల వేలం పాట పాడారు. జిల్లాలో వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

## నేడు రామన్నపేటలో మంత్రి హరీష్‌రావు పర్యటన



**భువనగిరి, ప్రభాతవార్త :** నేడు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య కుటుంబశాఖల మంత్రి టీ.హరీష్‌రావు రామన్నపేట మండల కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు సబ్ ట్రెజరీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తారని, 12.15 గంటలకు 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శంకుస్థాపన చేస్తారని, 12.30 గంటలకు శ్రీచెన్నకేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

# మహిళా రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలి

ప్రభాతవార్త సూర్యాపేట

2024 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలయ్యేలా చూడాలని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్‌లో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసస్తూ అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహించిన జీపుజాతను ఆమెజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకే మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టారన్నారు. మహిళల హక్కుల రక్షణకు భద్రత కల్పించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రిచండంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కేరళ తమిళనాడు తరహాలో రేషన్‌షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పనిదినాలను 200కు పెంచాలన్నారు. అర్హులైన పేదలకు 125 గజాల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై దాడులు పెరిగాయన్నారు. మహిళలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల జ్యోతి, ప్రధానకార్యదర్శి సైదమ్మ, నాయకురాళ్లు విజయలక్ష్మి, నారాయణమ్మ, సృజన, భాగ్యమ్మ, రాణి, శశిరేఖ, పద్మ, పూలమ్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే గొంగిడి సునీత



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పల్లెపహాడ్, పారుపల్లి, కప్రాయపల్లి, మోతుబావిగూడెం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. పల్లెపహాడ్, పారుపల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ.5.5కోట్లతో నిర్మించే కప్రాయిపల్లి నుండి మోతుబావిగూడెం, ఉప్పలపహాడ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రజలకు తాగు, సాగునీటి సౌకర్యం, నిరంతరం విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో త్రాగునీటి కాల్వల నిర్మాణం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించి కేసిఆర్ ముఖ్యమంత్రిగా మూడవ సారి చేయాల్సిందిగా ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, ఎంపీటీసీలు యాసా కవితాఇంద్రారెడ్డి, బండ హంసమ్మ, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, సర్పంచ్‌లు సుబ్బూరి వెంకన్న, లగ్గాని రమేష్, గగ్గూరి మాధవి, సామ వరలక్ష్మి, ఎంపీడీవో బీ.యాదగిరి, వివిధ శాఖల అదికారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వివేరా హోటల్ వెంకట్‌రెడ్డికి బెస్ట్‌వే సైడ్ ఏమిటీస్ అవార్డు ప్రధానం



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వివేరా సద్ది వెంకట్‌రెడ్డికి బెస్ట్ వే సైడ్ ఎమిటిస్ అవార్డును రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హైద్రాబాద్ నగరంలోని శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. హోటల్స్ రంగంలో వేరా చాలా ఉన్నత స్థానంలో ఉందని, నాణ్యమైన ఆహారం అందించడంలో చాలా కృషి చేస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్నదని తెలిపారు. అవార్డు అందుకున్న వెంకట్‌రెడ్డి మంత్రికి కృతజనక్షతలు తెలిపారు. వినియోగదారులకు రుచి, సుచి శుభ్రతను అందించి వారి అభిమానాన్ని పొందడమే తమ లక్ష్యం అన్నారు. ఏ వ్యాపారమైన వినియోగదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చేసినట్లయితే వృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నిఖిల్, మనోహార్, లక్ష్మయ్య, దీపక్‌రెడ్డి, సద్ది రాఘవేందర్‌రెడ్డి, బాలరాజు, ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తోనే గ్రామాల అభివృద్ధి



దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్రకుమార్

**నేరేడుగొమ్ము, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు గురువారం దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్రకుమార్‌నాయక్ శంకుస్థాపన చేశారు. మండలంలోని ఉరబాయి తండావద్ద రూ.3.5కోట్లతో బీటీరోడ్ నిర్మాణ పనులకు,నల్లబాయి తండా వద్దతండావద్దా రూ.3.20కోట్లతో, పెద్దమునిగల్ గ్రామంలో పది లక్షలతో చేపడుతున్న మట్టిరోడ్డు పనులకు, ఐదులక్షలతో చర్చి ప్రహరీగోడ నిర్మాణానికి, మోసంగడ్డతండాలో రూ.80 లక్షలతో బీటీ రోడ్ నిర్మాణ పనులకు, పై మూల వాగు తండా వద్ద 2.56 కోట్లతో బీటీ రోడ్డు పనులకు, కలకొండ తండా వద్ద 3.45కోట్లతో బీటీ రోడ్ పనులకు తిమ్మాపురం గ్రామంలో 40లక్షలతో పలు అభివృద్ధి పనులకుఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ రూ.126కోట్లతో నియోజకవర్గంలోని తండాల్లో బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంజూరుకావడం జరిగిందని, తండాల్లో రవాణా వ్యవస్థ మెరుగుపరిచేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.ప్రభుత్వం బీటీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని త్వరలోనే పనులు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిపి పద్మ హనుమాన్, జడ్పీటిసి బాలునాయక్, పిఏసిఎస్ ముక్కుమల్ల బాలయ్య, వైస్ ఎంపీపీ కార్యకర్తలు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, బాణావత్ భరత్‌నాయక్, శ్రీదేవి జవహర్లాల్, వర్త్య బాలునాయక్, దూద బాబూజీ, కోఆప్షన్ నెంబర్ ఫాషా, బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్,కిషన్, గోపాల్ మధు పాల్గొన్నారు.







## గణనాధునికి ఘనంగా శోభయాత్ర..

# జైజై గణేష్..బైబై గణేశా..



- దుర్గాప్రసాద్ దంపతులు లడ్డు వేలం పాట-రూ.3లక్షల 3వేలు
- మామిడి సత్యనారాయణయాదవ్ దంపతులు లడ్డువేలం పాట రూ.1.25.116లు

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : వినాయక చవితి నవరాత్రి వేడుకలు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న గణ నాధునికి గురువారం ప్రత్యేక పూజలు చేసిన భక్తులు జైజై గణేశా..బైబై గణేశా..డప్పుచప్పులు మేళాతాళాలు నడుమ అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. వేడుకల్లో భాగంగా మిర్యాగూడ పట్టణంలోని రెడ్డకాలనీలో నిర్వహించిన లడ్డు వేలం పాటను దాసరాజు దుర్గాప్రసాద్ దంపతులు అత్యధికంగా రూ.3లక్షల 3వేలు పాడారు. గణేష్ మార్కెట్‌లో లడ్డు రూ.1.25.116లకు మామిడి సత్యనారాయణయాదవ్ దంపతులు కైవసం చేసుకున్నారు. చివరి రోజు ఇందిరమ్మకాలనీ, బాపూజీనగర్‌కాలనీలతో పాటు మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో సుమారు 800మందికి టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో అన్నదానం చేశారు. కోలాటాలు, డప్పు చప్పుల్లు, నృత్యాల నడుమ నిమజ్జనానికి తరలించారు. మిర్యాలగూడ మండలంలోని 50 వరుకు, పట్టణ పరిధిలోని 70 వరకు విగ్రహాలు ప్రతిష్టించారు. చిల్లేపల్లి మూసి, శ్రీనివాస్‌నగర్, పెద్దదేవులపల్లి, వాడపల్లి తదితర ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. గోగువారిగూడెంలో శ్రీకృష్ణయాదవ్ అధ్వర్యంలో గణేష్‌ని కోలాటల మధ్య నిమజ్జనానికి తరలించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ డి.నర్సింహులు గట్టి బందోబస్తూ చర్యలు చేపట్టారు.

---

## సత్యవతి రాథోడ్ పర్యటనను విజయవంతం చేయాలి



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి మండలంలో శుక్రవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ,మహిళ,శిశు సంక్షేమ మాత్యులు సత్యవతి రాథోడ్ పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయనున్నందున ఆమె పర్యటనను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ ద్రస్రూనాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డిలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పాలశీతలికరణ కేంద్రంలో విలేకరులతో సమావేశంలో వారు మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యేతో రమావత్ రవీంద్రకుమార్ కలిసి మండంలోని కేశ్యాతండా బిటిరోడ్డు, పన్నితండా బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు, చెన్నారం గ్రామం పరిధిలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా మండంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటను విజయవంతం చేయాలని కోరారు. దీంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుగా నూతనంగా నియమించిన నేనావత్ రాంబాబునాయక్ మొదటి సరిగా మండలాని వచ్చిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాంబాబునాయక్క శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమావత్ తులసీరాంనాయక్, ఎచ్చ శ్రీకాంత్, రమావత్ రాములునాయక్, రమావత్ బీంసింగ్‌నాయక్, రమావత్ శక్రునాయక్,రమావత్ రాములునాయక్, రమావత్ లాలునాయక్, రమావత్ శ్రీనునాయక్, వడ్యా బాలరాంనాయక్,నేనావత్ శంకర్నాయక్, కబీర్, రాంబాబు, దామోదర్ పాల్గొన్నారు.

---

## అమ్మనాన్న లేరు... ఆదరించే వారెవ్వరు...!

- అనాధలుగా మారిన ముగ్గురు చిన్నారులు
- తల్లి పదో తరగతి 2016 బ్యాచ్‌మెంట్స్ రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేత
- అపన్నా హస్తల కోసం ఎదురుచూపు..

**కేతేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** అప్పుల బాధతో తండ్రి... యాక్సిడెంట్‌తో తల్లి మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన దీనకొండ సంధ్యను హైద్రాబాద్ పిల్మ్‌నగర్‌కి చెందిన బాసని విష్ణుతో పదిహేను సంవత్సరాల క్రితం వివాహమైంది. సంధ్య విష్ణులకు ఇద్దరు ఆడ పిల్లలు ఒక మగ పిల్లడు సాఫీగా సాగుతున్నా వారి కుటుంబంపై విధి పగబట్టింది. అప్పుల బాధతో తండ్రి గతేడాది మరణించగా ఇటీవలే తల్లి యాక్సిడెంట్ రూపంలో మృతి చెందింది. దీంతో ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లడు రూప,నందు, మణికంఠ అనాథలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తన తోటి 2016 పదోతరగతి విద్యార్థులు రూ.50వేలు ఆర్థికసహాయం రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేసి పిల్లల చదువు కోసం పదోతరగతి విద్యార్థులం కృషి చేస్తామన్నారు. సంధ్య తల్లిదండ్రులు వృద్ధులు కావడంతో పిల్లల పోషణ భారంగా మారిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పిల్లల పోషణ చదువులకై దాతలు ఆదుకోవాలని సెల్ 991228326 తెలిపిన ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరుతున్నారు.



---

## అర్హులందరికీ గృహలక్ష్మి ఇండ్లు

- ప్రభుత్వ విఫ్ సునీత లబ్ధిదారులకు
- గృహలక్ష్మి ప్రెసిడీంగ్ కాపీల అందజేత



**గుండాల ప్రభాతవార్త :** నియోజకర్గంలో నిరుపేదలందరికీ గృహలక్ష్మీ పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గుండాల మండల కేంద్రంలో గృహలక్ష్మీ లబ్ధిదారులకు బుధవారం ప్రోసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను నమ్మితే బతుకులు అగమై గోస పడతామని, బీఆర్ఎస్‌తోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని అన్నారు. పూర్తి సబ్సిడీతో గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు మూడు లక్షల ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే గుండాల మండలానికి గృహలక్ష్మి పథకం కింద మరికొన్ని ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను సకాలంలో ముగ్గులు పోసి ప్రారంభించుకోవాలన్నారు. పేదింటి ఆడ పిల్లల కోసం షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, గృహలక్ష్మి వంటి ఎన్నో పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ రుణం తీర్చుకోవడానికి పార్టీల తారతమ్యం లేకుండా మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బొంగు శ్రీశైలం, సర్పంచుల ఫోరం కన్వీనర్ దార సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పలు చోట్ల అన్నదానం గణేష్ శోభయాత్ర

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో శుక్రవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 600ల మందికి అన్నదానం చేశారు. అనంతరం గ్రామంలో గణేష్ శోభయాత్రను ఘనంగా నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పగిడి సురేష్‌యాదవ్, గోపియాదవ్, బోగి గౌతమ్, మేకల వినయ్, ఎన్.వినయ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గోగువారిగూడెంలో న్యాయవాది సందా రవీంద్రనాథ్‌ఠాగూర్-రేణుక దంపతుల సహకారంతో విగ్రహాన్ని అందజేశారు. గురువారం శ్రీకృష్ణయూత్ అధ్వర్యంలో నిర్వహించిన లడ్డువేలం పాటలో జంగా వెంకన్నయాదవ్ రూ.28వేల116లకు దక్కించుకున్నారు. అనంతరం కోలాటలు, నృత్యాల నడుమ గణేశునికి భారీగా శోభయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణయూత్ నాయకులు జంగా సురేష్‌బాబు, మట్టపల్లి నాగరాజు, జంగా ప్రశాంత్‌యాదవ్, మట్టపల్లి సతీష్, పెద్దబోయిన నవీన్‌యాదవ్, మేకల నాగలింగం, దొంగరి వెంకన్న



తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని బాపూజీనగర్‌లో గణేష్ ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, సిఐ రాఘవేందర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్, 30వ వార్డు కౌన్సిలర్ కుర్రా చైతన్య, పారిశ్రామికవేత్త విజం శ్రీధర్, బిఆర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ అంజన్‌రాజు, లింగయ్య, మట్టాచారి, శ్రీనివాస్‌రెడ్డి, చింటు, విక్రమ్, భాను, వేణు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)







మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ సహ నియోజకవర్గంలోని అన్ని మండలాలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లను గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ ప్రకటించారు. మిర్యాలగూడ పట్టణానికి గాయం ఉపేందర్‌రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పొదిల వెంకన్నయాదవ్, మిర్యాలగూడ మండల అధ్యక్ష, వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా కాకునూరి బసవయ్యగౌడ్, కంచుగట్ల లింగయ్యయాదవ్, వేములపల్లి మండలానికి మాలి కాంతారెడ్డి, తమ్మడబోయిన రామయ్య,మాడ్గులపల్లి మండలం గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, పుల్లంల నర్సింహా, దామరచర్ల గాజుల శ్రీనివాస్, అడవిదేవులపల్లి రామావత్ బాలునాయక్, గుండా శ్రీనివాసులు నియమితులయ్యారు. మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా తలకొప్పుల సైదులు, దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పొదిల శ్రీనివాస్‌లను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ గురువారం నియామ ఉత్తర్వులను జారీ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ పథకాలపై విస్తృత ప్రచారం

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ పలు కుటుంబాలను కలిసి కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడా విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సంక్షేమ పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అమల్లోకి వస్తాయని, గడపగడపకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్, కారుపోతుల, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అవిశెట్టి కిరణ్, ముసిపట్ల గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రసానిపల్లి సందీప్, ఎన్ఎస్‌యూఐ మండల నాయకుడు



నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ బందెల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి రాజాలు, తాళ్ళ రాము, తొంటా నరేష్, శ్రీనాధ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవినిమల్లు, ఉయ్యాల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా కర్రే ఉపేందర్ గౌడ్ ఎన్నిక

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ కల్లుగీత కార్మిక సంఘం ఎన్నికలను గురువారం కో కో ఆపరేటర్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ ఆఫీసర్ దశరథ ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా కర్రే ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షునిగా నారా నాగరాజు గౌడ్, కార్యదర్శిగా నారా నర్సింహులు గౌడ్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కర్రే ఉపేందరన గౌడ్ మాట్లాడుతూ.. ఎల్ల వేళ గౌడ కులస్తులకు అండగా ఉంటానని తెలిపారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

మోత్కూరు, ప్రభాతవార్త :



గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని ప్రజాభారతి ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు మాట్లాడుతూ .. గుర్రం జాషువా సమాజంలోని మూఢనమ్మకాలను కుల, మత వివక్షలను ఖండిస్తూ కవిత్వం రాశాడని, నేటి తరానికి జాషువా కవిత్వం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుడిదెల్లి వెంకన్న, ఉపాధ్యక్షుడు వారాల యాదగిరి, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, సభ్యులు దబ్బేటి సోంబాబు, టీ.ఉప్పలయ్య, కూరెళ్ళ యాక స్వామి, బయ్యని రాజు, బాబుచారి, తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)

భర్త అతని కుటుంబ సభ్యుల వేదింపులు తాళలేక క్రిమిసంహారక మందు తాగి వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం దామరచర్ల మండలం గణేష్‌పహాడ్‌లో చోటు చేసుకుంది. వాడపల్లి ఎస్ఐ మామిడి రవికుమార్ కథనం మేరకు పెద్దఅడిశర్లపల్లి మండలం కేశనేనిపల్లి గ్రామానికి చెందిన రమావత్ వరియా కుమార్తె అయిన జ్యోతికి దామరచర్ల మండలం గణేష్‌పహాడ్ గ్రామానికి చెందిన భాణావత్ రమేష్‌తో 2021లో వివాహం జరిగింది. గత కొంతకాలంగా భర్త రమేష్, అత్తమామలు జగ్, ముక్తి, మరిది సైదా, తోడికోడలు ఆకేల, కుటుంబ సభ్యులు అదనపు కట్నం తేవాలంటూ పిల్లలు పుట్టడం లేదంటూ శారీరకంగా, మానసికంగా రోజు హింస్తున్నారని తెలిపారు. వేధింపులు భరించలేక జ్యోతి బుధవారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో గురువారం ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## ఎన్నికలు వస్తేనే మంత్రికి అభివృద్ధి పనులు గుర్తుకు వస్తాయి

### ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ కటకం మృత్యుంజయం

### వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీగా పార్టీలో చేరిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎన్నికలు వస్తేనే మంత్రి కెటిఆర్‌కు అభివృద్ధి పకులు గుర్తుకు వస్తాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎలక్షన్ ఇంచార్జీ కటకం మృత్యుంజయం ఆరోపించారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అతిధి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులు, అప్పర్ మానేరు ప్రాజెక్టును తమ హాయంలో నింపామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పటివరకు 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయని మంత్రి కెటిఆర్ తన బావయిన హరీష్‌రావుకు సంబంధించిన 11,12, ప్యాకేజీల ద్వారా మిషన్ కాకతీయ ద్వారా నీటిని మళ్లించుకున్నారని ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన 9వ ప్యాకేజీని మంత్రి మర్చిపోవడం దురదృష్టకరమన్నారు. 9 ఏళ్లుగా నిధులు, నియామకాలు అని కల్లబొల్లి కబుర్లు చెబుతూ పబ్బంగడుపుతున్నారని మండిపడ్డారు. పోలీస్ ఉద్యోగాలు మినహా ఇప్పటి వరకు రాష్ట్రంలో నిరుద్యోగులకు ఏ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, దుయ్యబట్టారు. 9ఏళ్ల కాలంలో గంభీరావుపేట-లింగన్నపేట హై లెవల్ వంతెన గుర్తుకు రానిది మరో రెండు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని తెలిసి వంతెనకు శంకుస్థాపన చేశారన్నారు. ఇన్ని రోజులు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 118 నియోజకవర్గాలలో కేజీ టు పీజీ ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. ఒక నాయకుడి కుమారుడికి లబ్ది చేకూర్చడానికి కాంట్రాక్టర్ పనులు అప్పగించారని ఆరోపించారు. ఒక వ్యక్తికి మూడు కోట్ల రూపాయల లాభం చేకూర్చరని విమర్శించారు. అందులో చాలా వరకు పాత బిల్డింగ్‌కు మరమ్మత్తు పనులు చేశారన్నారు. రాష్ట్ర మంత్రిగా కెటిఆర్ నియోజకవర్గానికి చేసింది ఏమిలేదని గత 30 సంవత్సరాల క్రితమే పార్టీరాజం మంత్రిగా ఉండి మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి, జూనియర్ కళాశాలను మంజూరు చేశారని గుర్తుచేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల కమలాకర్, గోపగారి లక్ష్మీనారాయణగౌడ్ , లక్ష్మీపురం ప్రకాష్‌గౌడ్, శంకర్, వేషాల వెంకటి, దేవరాజ్‌గౌడ్, కుర్ల దేవరాజు, బాబు, దేవరాజు, ఎగదండి రాజేందర్‌లు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.

## రిటైర్డ్ ఉద్యోగి మృతి పలువురు సంతాపం

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 28 (ఊపభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని శరణ్యగ్రీన్‌హోమ్స్‌లో రిటైర్డ్ ఉద్యోగి, ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాశీమల్ల రామ లచ్చయ్య గురువారం అనా రోగ్యంతో మృతి చెందారు. అయన మృతదేహానికి ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాద్గుల శ్రీనివాస్, కొత్తపల్లి బాబురావు, రాష్ట్ర నాయకులు రావిరాల అంజయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొప్పని గణేష్, మడుపు సైదులు, నాగయ్య, వెంకటరత్నం, బిక్షం, దివాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరోదిక సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలకు మధ్యాహ్న బోజనాన్ని వండి పెడుతున్నటువంటి కార్మికులకు కనీస వేతంన లేక వారికి వంట బిల్లులు రాక ఆరె నెలలు గడుస్తున్న రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి గత అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.3000 ఇస్తానని వాగ్దానం చేసినప్పటికీ నేటికి ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని కోడిగుడ్డుకు అదనంగా బిల్లు చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా



చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు, అమ్మని వెంకటమ్మ, ధనలక్ష్మీ, సరస్వతి, శ్రావణి, మానస, గోవిందమ్మ, సైదమ్మ, సాలమ్మ, రోషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

**ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని గురువారం రోజున ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ఎస్టీ హాస్టల్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ 22 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అని బారతదేశానికి స్వాతంత్ర వస్తే కేవలం తెల్ల దొరల పాలన పోయి నల్ల దొరల పాలన వస్తుందని అందుకే బారతదేశ అభివృద్ధి పథంలో నడవాలంటే సోషలిస్ట్ మార్గమే శరణ్యమని నమ్మి తను జైలులో ఉండి కకూడా కారల్ మార్క్స రచనలు చదివే వాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ




మండల అద్యక్షులు కందుల నాగరాజ్, ఉపాద్యక్షులు కంతి విక్రమ్, నాయకులు కాముని ప్రణయ్, రాజు, డివైఎఫ్ఐ నాయకులు వడ్డమాను, విప్లవ్, తాడిపల్లి ప్రశాంత్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రోన్‌ల వినియోగంపై అవగాహన

**త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:**



వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినియోగించుకుని పెట్టుబడులను ,సమయాన్ని ఆదా చేసుకోవచ్చని కంపసాగర్ వ్యవసాయ పరిశోధనస్థానం అధి పతి ఎన్.లింగయ్య అన్నారు. మండలంలోని జి.అన్నారం గ్రామంలో డ్రోన్‌లతో పురుగు మందు పిచికారి విధానంపై రైతులకు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోజురోజుకూ డ్రోన్‌ల వినియోగం పెరుగుతుందని ,వాటి వినయోగంవల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణానికి పురుగుల మందు పిచికారి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలుక సుభాష్‌రెడ్డి, శాస్త్రవేత్తలు శ్రీధర్,శివప్రసాద్, రైతులు ,తదితరులు ఉన్నారు.

# నేడు ఎమ్మెల్యే భగత్ పర్యటన

**త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మండలంలో జరుగుతున్న వివిద అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలలో శుక్రవారం సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొననున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.నరేందర్, పామోజు వెంకటాచారిలు తెలిపారు. గురువారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మద్యాహ్న 1:30కు దుగ్గేపల్లి ,గుంటిపల్లి వయాజి అన్నారం బిటి రోడ్డు పనుల శంకుస్థాపన చేయనున్నట్లు,అదేవిదంగా ,సాయంత్రం రాజేంద్రనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం,అనంతరం బొర్రాయి పాలెం సిసి రోడ్ల ప్రారంభోత్సవం, అప్పలమ్మగూడెం,డొంక తండా బిటిరోడ్డు పనులకు శంకుస్థాపన, సిసిరోడ్లు, స్మశానవాటికల ప్రారంభోత్సవం కార్యక్రమం, లోక్యాతండాలో సిసి రోడ్డు పనుల ప్రారంభం, రాగడప, కాపువారిగూడెం బిటిరోడ్డు పనుల శంకుస్థాపన, అదేవిదంగా లక్పతి తండాలో ,సత్యంపాడు తండాలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాన కార్యక్రమం ఉన్నట్లు వారు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ,పార్టీ నాయకులు,కార్యకర్తలు అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొనాలని కోరారు.


# మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత

**.త్రిపురారం,28సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ అయిన త్రిపురారంలోని ప్రధాన వీధులతో పాటు అన్ని శివారు కాలనీలలో మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం బ్రహ్మంగారి గుడి నుండి గ్రామం చివరి వరకు గల ప్రధాన రహదారి సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ,మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అడవిదేవులపల్లి రోడ్డు రెండవ దశ పనులతో ప ఆటు గ్రామ పంచాయతీలోని 14వార్డులలో అవసరం అవసరం ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజి పనులను ఎమ్మెల్యే నోముల భగత్ సహకారంతో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అద్యక్షులుగా గ్యాదపాక దీప

**ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాదపాక దీపకు ఆలేరు మండల మహిళా అద్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు నీలం పద్మ ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవనంలో గురువారం రోజున నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, నీలం వెంకటస్వామి, ఎండీ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కొరకు గ్రామ కమిటీల ఏర్పాటు

**ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కొరకు, గ్రామ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు, రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి, వీరేశం కోకన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. క్లాత్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రైల్వే గేట్ వద్ద అసోసియేషన్ అద్యక్షులు బేతి నర్సింహులు, జిల్లా నాయకులు బేతి కృష్ణ, హరి, బాంబే, రవి, చోల్లేటి ప్రకాష్, అంబటి, జగన్, కీర్తి పవన్, దీక్షలో కూర్చున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయని కార్యాచరణ ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పక్ష కమిటీ సభ్యులు ఆర్. జనార్దన్, అయిలీ సత్తయ్య, వెంకటేష్, సముద్రాల సత్యం, బెజాడి కుమార్, మొరిగాడి శ్రీశైలం, తుంగ కుమార్, కెమిడి ఉపలయ్య, గ్యార నరేష్, కొల్లూరు రాజయ్య, నల్ల మాస తులసయ్య, పద్మ, సుదర్శన్, ఎండి సలీం, పేరేపు రాములు, సంఘీ, నవీన్, నెమలి అంజిబాబు, గానగని మల్లేశం, జర్నలిస్టులు తోట మల్ల్య, యేలుగుల కుమారస్వామి, చింతగింది కృష్ణ, దాసి శంకర్, గుండు మదుసుదన్ సభ్యులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట

# ఆశాలకు ఇరవై ఒక్కవేలు ఇవ్వాలి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ప్రతినెల రూ. 21 వేల వేతనం చెల్లించాలని ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అద్యక్షురాలు నకిరేకంటి కవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహిస్తున్న 4వ రోజు నిరవదిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. అర్హత కలిగిన వారికి ఏఎన్ఎం జిఎన్ఎంగా ప్రమోషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షురాలు గోవర్ధనమ్మ ఆశాలు, కేజ రాణి, ఆర్ సుజాత, ఎల్ జ్యోతి, సైదమ్మ, సబిత, ఇందరి, సుమలత, త్రివేణి, కవిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**మునగాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రానికి చెందిన గొట్టిపర్తి వెంకయ్య ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది. బాధిత కుటుంబానికి మునగాల మండల కేంద్రానికి చెందిన శాలివాహన వెల్ఫేర్ సొసైటీ గురువారం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సిరికొండ అంతయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి శాలివాహన కులస్తులు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తున్నామని ఇప్పటివరకు మూడు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సంఘీబావం తెలిపిన జనగాం ఉపేందర్‌రెడ్డి

**ఆలేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు ఆలేరు తహసీల్దార్ కార్యాలయం వద్ద టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాద్యక్షులు జనగాం ఉపేందర్‌రెడ్డి సంఘీబావం తెలిపి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, సింగల్‌విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఉప్పలయ్య, జిల్లా మహిళా అద్యక్షులు నీలం పద్మ, మండల అద్యక్షులు గ్యాదపాక దీప, పట్టణ అద్యక్షులు పాము అనిత, కొల్లూరు గ్రామ అద్యక్షులు శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చెవిలో పువ్వులు పెట్టుకొని ఆశ వర్కర్ల నిరసన

భువనగిరి, ప్రభాతవార్త:

ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపట్టిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు గురువారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు గ్రామాల్లో అన్ని తరగతుల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వారి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి వీడి, వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని, ఫిక్స్ వేతనం, ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కారించాలని చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని, లేదంటే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని, వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగుని లలిత, మండల అధ్యక్షురాలు పల్లెకర్ల జ్యోతి, నాయకురాలు శోభా, సంతోషా, సౌభాగ్య, అలివేల సుజాత, పద్మ, పావని, బాలమణి, వనజ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామసభల ద్వారా ఎంపిక చేసి అమలుపరచాలి

వలిగొండ, ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసి అమలు పరచాలి కానీ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలని, దళిత బంధులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం నిరసన దీక్షకు ముఖ్యఅతిధులుగా హాజరైన వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళితబంధు, గృహలక్ష్మీ పథకం, బీసీ/ మైనార్టీలకు, రూ.1లక్ష సహాయం లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో గ్రామసభలకు సంబంధం లేకుండా ఏకపక్షంగా తన పార్టీ కార్యకర్తలను కేటాయించుకోవడం సిగ్గుచేటని, వెంటనే గ్రామసభల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపును గ్రామసభల ద్వారా ఎంపిక చేయకపోతే గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ అధ్యక్షతన వహించగా సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బీర్క శ్రీశైలంరెడ్డి, కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్, సీపీఎం మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి, కర్లకంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి, కల్కూరి ముత్యాలు, సీపీఎం నాయకులు వివిధ శాఖల కార్యదర్శులు, దయ్యాల సత్యరాములు, పల్సం లింగం, దొడ్డి భిక్షపతి, దండెం నర్సిరెడ్డి, రాధారపు మల్లేశం, చెగురి నరేష్, మారబోయిన నర్సింహ, కందగట్ల సాయిరెడ్డి, దయ్యాల మల్లేశం, సుర్కంటి రామచంద్రారెడ్డి, చేగూరి నరసింహ, వేముల లక్ష్మయ్య, పిట్టల అంజయ్య, మంగ బాలయ్య, చెరుకు జంగయ్య, ఉడ్డాటి పాపయ్య, బొడ్డు రాములు, దొడ్డి యాదగిరి, కల్కూరి రాంచందర్, కందుల బాలయ్య, ముంతస్వామి, తదితరులు పాల్గొన్నారు.




# దళిత బంధు దళితులందరికి ఇవ్వాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మోత్కూరు మండల పార్టీ కౌన్సిల్ సమావేశం మోత్కూరు కేఆర్ భవన్‌లో కామ్రేడ్ పులకరం మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ .. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు వారి పార్టీ కార్యకర్తలకే కాకుండా నిరుపేదలైన అర్హులైన వారందరికి ఇవ్వాలని, అలాగే అర్హులైన దళితులందరికి దళితబంధు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇస్తున్న రూ.3లక్షలు నిర్మాణానికి సరిపోవడం లేనందున, ఆ పథకం ద్వారా రూ.5లక్షలు, అదేవిధంగా బీసీ బంధు రూ.10లక్షలు ఇవ్వాలని రుణమాఫీ ఒకే దఫాలో మాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీతా పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చావల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బుషిపాక నరసింహ, రైతు సంఘం మండల కార్యదర్శి మొగుళ్ళ తిరుపతిరెడ్డి, దొండ రాములు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షుడు తొంట మాధవి, చేతరాశి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రీశుని సేవలో జనగాం జిల్లా కలెక్టర్ శివలింగయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి గురువారం జనగాం జిల్లా కలెక్టర్ సీ.హెచ్.శివలింగయ్య ఐఏఎస్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# అంగడిబజార్ సన్‌రైజ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని అంగడిబజార్‌లోని సన్‌రైజ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులలో భాగంగా వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాణిభరత్, ముక్కెర్ల మల్లేష్‌తో పాటు సన్‌రైజ్ యూత్ సభ్యులు పల్లెపాటి భాస్కర్, కాటబత్తిని శ్రీను, పబ్బాల మహేష్, నరేష్, వెంకటేష్, పాండు, ఎల్లప్ప, శంకర్, అఖిల్, చిన్న, మూర్తి, రమేష్‌లతో పాటు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి




# భగత్‌సింగ్‌కు శివాజీ యూత్ అసోసియేషన్ ఘననివాళి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్ జయంతి సందర్భంగా గురువారం శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోరే మల్లేశం, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్‌లు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశ స్వాతంత్ర్యం కోసం రవి అస్తమించని సామ్రాజ్యంగా పేరుగాంచిన బ్రిటిష్ పాలకుల ఒంట్లో వణుకు పుట్టించి 23 ఏళ్ళ ప్రాయంలో దేశం అంతా ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదంతో బ్రిటిష్ పాలనను నిరసిస్తూ బ్రిటిష్ పోలీసు అధికారి జాన్ సాండర్స్ పై బాంబు దాడి కేసులో దేశం కోసం ఉరి కొయ్యలను ముద్దాడి అమరుడైన భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్య పోరాట పటిమ అని, భావి తరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యుడు మురారిశెట్టి వెంకటేశ్వర్లు, కోరే కుమార్, మజ్జిగ రామనర్సయ్య, కొంగరి పరుషురాం, కదిరే నవీన్, మల్ల క్రాంతి, నాతి వినయ్, వంజాల రాజు, కోరే మహేష్, లోడి మహేష్, వంజాల వివేక్, ఎలగందుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వాకిటి అనంతరెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ చైర్మన్, జడ్పీటీసీ వాకిటి పద్మ భర్త వాకిటి అనంతరెడ్డిని నియమిస్తూ ఎం.పీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనియర్ గురువారం నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాల రామకృష్ణారెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్, తదితరులు పాల్గొన్నారు

# గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలి

వలిగొండ, ప్రభాతవార్త :

గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సీడీపీవో శైలజ సూచించారు. గురువారం మండలంలోని వెల్వర్తి సెక్టార్ లెవెల్ పోషణ మాసం కార్యక్రమాన్ని, లోతుకుంట అంగన్‌వాడీ కేంద్రంలో జరుపుకోవడం జరిగింది. ఈ క్యాక్రమానికి ముఖ్య అతిధిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గర్భవతులు, బాలింతలు, ఏడు నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్వర్తి సెక్టార్ సూపర్‌వైజర్ జీ.వాణిశ్రీ, వెల్త్ సెక్టార్, అంగన్‌వాడీ టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంతోనే పట్టణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పారిశుద్ధ్యంతోనే పట్టణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని 18వ వార్డులో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్వచ్ఛ భారత్ దివస్, ఇండియన్ స్వచ్ఛత లీగ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ ఆర్ ్పల కష్టాలను గుర్తించిన నాయకుడు సిఎం కెసిఆర్ అని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ ్పలకు వేతనాలను పెంచి ఆర్పీల పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని అనా ్నరు. పట్టణ ప్రగతి ద్వారా పట్టణాలలో ఉన్న వ్యర్థాలను తొలగించి పట్టణాలు సుందరంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. ఇటీవల సిఎం కెసిఆర్ రూ.25 కోట్లు కేటాయించడం, దానికి సంబంధించిన జివోను కూడా అందించడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడు జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత మం త్రులు కెటిఆర్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుంచామన్నారు. అదేవిధంగా అక్టోబర్ 1న ప్రతి ఒక్కరు బాద్యతగా స్వచ్ఛత హీ సేవ, ఏక్ తారీఖ్, ఏక్‌గంట, శ్రమధన్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, ఆర్పీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో సాయిబాబా జన్మదిన వేడుకలు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని సాయిబాబా మందిరంలో గురువారం బాబా జన్మదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. ఆలయపూజారులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, రవికుమార్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక హారతులు, ప్రతే ్యక పూజా కార్యక్రమాలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై సాయి నామస ్మరణతో మందిరం మార్మోగింది. స్థానిక ప్రముఖ వ్యాపారవేత్తలు భువనగిరి అంజయ్య, గజవెల్లి వెంకటేశ్వర్లు అన్నదానం చేశారు. రాచకొండ రామకోటేశ్వరరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర ్యవేక్షించారు. బాబా జన్మదిన వేడుకలలో రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మండల ఆర్యవైశ ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామమోహన్‌రావు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు ఊట్కూరు నటరాజ్, గోళ్ల సుధాకర్, మురారిశెట్టి రమేష్, కందిబండ శ్రీనివాసరావు, రాచకొండ అంజయ్య, ఉప్పల పుల్లయ ్య, పాల్వాయి గోపాలకృష్ణ, మాశెటి ్ట మోహన్, చిత్తనూరి సత్యనారాయణ, గుండా సత్యనారాయణ, రాచకొండ నాగేందర్, రాచకొండ శ్రీను, నిమ్మగడ్డ సుబ్బారావు, యరి ్సంగ్ నారాయణ, ఇనపాల పిచ్చిరెడ్డి, పివి.రమణారావు, గెల్లి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేధిస్తే సహించం

చింతలపాలెం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అధికారాని ్న అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేధిస్తే సహించం అని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇ ంద్రారెడ్డి అనా ్నరు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి ఆధ్వర ్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిసు ్తన్నామన్నారు. రాబోయే ంజుల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవబో తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో షేక్ జానిమియా, సర్పంచ్ హుస్సేన్‌నాయక్, యూత్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సురేందర్, రాజశేఖం ్రెడ్డి, సామ్య నాయక్, ప్రభాకర్‌రెడ్డి, వెంకయ్య, వెంకటరెడ ్డి,నాగుల్‌మీరా, రాజశేఖరరెడ్డి, బాజీ, సైదులు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం, కొత్తగూడెం గ్రామాల్లో పికెట్..గత నాలుగు రోజుల క్రితం మండలకేంద్రంలోని చింతల వద్ద కొత్తగూడెం గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు ఘర్షణ జరిగిన ఘటనలో గాయపడి వాచ్య అనే వ్యక్తి బుధవారం మరణించాడు. ఆయన అంత్యక్రియలు గురువారం నిర్వహించగా గ్రామంలో అలజడి లేవకుండా శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు పికెట్ నిర్వహించారు.



# వెలిమినేడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని వెలిమినేడు మేజర్ గ్రామపంచాయతీని సమీప గ్రామాలను కలుపుకొని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆగ్రామ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూపనర్సింహా గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో మేజర్ గ్రామ ్రపంచాయతీగా ఉండి, జనాభా పరంగా, విస్తీర్ణం పరంగా మండలం ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూమి కూడా ఉందన్నారు. గతంలోనూ వెలిమినేడును మండలంగా ప్రకటించాలని పార్టీలకతీతంగా ధర్నాలు నిర్వహించి, వినతి పత్రాలు అందజేసినా కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెలిమినేడును మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ఆమె కోరారు.



# అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

మోత్కూరు, ప్రభాతవార్త ::

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 6వ వార్డు ఇందిరానగర్ కాలనీకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దాసరి చంద్రయ్యకు పక్షవాతం వచ్చిన విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ గురువారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం చేశాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ జిట్ట సాయికుమార్, కో.కో.ఆర్డినేటర్ దాసరి నవీన్‌కుమార్, కొంగరి మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి సురేందర్, జిట్ట చింతయ్య, దాసరి కనకయ్య, కొంగరి మల్లేష్, కొంపెల్లి నర్సింహా, దాసరి నరినంసహా, గడ్డం స్వామి, కందుకూరి నర్సింహా, దాసరి నరేష్, పందుల నరేష్ మచ్చగిరి, పందుల సురేష్, సివ్వి నర్సింహా, పత్తేపురం నర్సయ్య, బచ్చలకూరి సాగర్, దాసరి మచ్చగిరి, బన్నీ, నితిన్, గ్రామస్తులు కందుకూరి లక్ష్మయ్య, భిక్షమయ్య, యాదగిరి, గడ్డం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.






# వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికుల ధర్నా

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని వెలిమినేడు గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు బైటాయించి ధర్నా నిర్వహించారు. పంచాయతీ కార్మికుల ధర్నాకు సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను పార్టీ నాయకులతో కలిసి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల జీతాలు చెల్లించకుండా సర్పంచి, ఉప సర్పంచి పంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచి దేశబోయిన మల్లమ్మపాపయ్య మాట్లాడుతూ ఉపసర్పంచి చెక్కులపై సంతకాలు చేయలేదన్నారు. రెండు రోజుల్లో సంతకాలు చేయించి జీతాలు చెల్లిస్తామని సర్పంచి హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆరూరి శంబయ్య, దేశబోయిన నరసింహ, గ్రామపంచాయతీ కార్మికులు ఆరూరి మల్లేష్, మంకాల మల్లమ్మ,మెరుగుమల్ల శంకరయ్య, మంకాల బాలమ్మ,లచ్చమ్మ, స్వరూప,అండాలు, సత్తమ్మ,బొడిపల్లి నరసింహ,గోలి నరసింహ, మంకాల మల్లయ్య, యాదయ్య, గోపాల్ పాల్గొన్నారు.

# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ

మేళ్ళచెరువు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిరీ ్డసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవలు, హారతులు, అభిషేకములు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేందర్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా గణపతిస్వాముల గ్రామోత్సవం

మేళ్ళచెరువు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం గణపతిస్వాముల గ్రామోత్సవములు, ఊరేగింపులు, మేళతాళములతో,భజన కోలాటములతో వివిధ సాంస్కృతిక కార్య క్రమాలతో ఉత్సాహభరితంగా సాగాయి. మండలంలోని అన్ని గ్రామాల నుంచి మట్టపల్లి, చింత్రియాల, పులిచింతల సమీపాన గల కృష్ణానది వరకు వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో, గణపతినామ స్మరణతో నిమజ్జన కార ్య క్రమాలను శాస్రోక్తంగా కను ్నలపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిదులు, ఉత్సవ కమిటిల సభ్యులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమం

మోటకొండూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని రాజీవ్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 39 సంవత్సరాలుగా పూజలు అందుకుంటూ ఈ సంవత్సరం కూడా పూజలందుకుంటున్న గణనాధుడి వద్ద రాజీవ్‌నగర్ కాలనీ వాసులు దేవరకొండ రవి, కుటుంబసభ్యులచే గురువారం ఘనంగా పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు, రాజీవ్ యూత్ సభ్యులు, కాలనీ వాసులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి లక్ష ఉండ్రాళ్ళు, లక్ష బోట్ల జంధ్యం సమర్పణ

రాజాపేట ప్రభాతవార్త:

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాధునికి లక్ష ఉండ్రాళ్ళు, లక్ష బోట్ల జంధ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాధుడు లక్ష ఉండ్రాళ్ళు, లక్ష బోట్ల జంజంతో పూజలు అందుకున్నాడు. ఉప్పల రమేష్ స్వప్న కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా పూజల్లో పాల్గొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించగా మాశెట్టి శ్రీనివాస్ రాని, ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి లక్ష ఉండ్రాళ్ళను పాదాల వద్ద సమర్పించారు. లక్ష బోట్ల జంధ్యాన్ని కూడా ప్రతిష్టా గణనాధునికి వేసి పూజలు చేశారు. కార్యక్రమ విశిష్టతను అర్చక స్వాములు వివరించారు. రాత్రి ప్రత్యేక పూజలు చేసి విగ్రహ దాత నంగునూరు సత్యనారాయణ జగదాంబ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వచ్చే ఏడాది విగ్రహ దాత బెజగం నాగభూషణం రితిక దంపతులకు సత్కారం చేశారు. అంతకుముందు శ్రీ స్వామివారి చెంతన ఉన్న లడ్డు, సేపు, శల్లా, కరెన్సీ దండ, దుప్పట్లను వేలం వేశారు.



అనంతరం ప్రత్యేక వాహనంలో పండరీపురంకకు బయలుదేరి గణనాధుని నిమజ్జనం చేశారు. నవరాత్రి ఉత్సవాల గణనాధుడు రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిత్యం విశేష పూజలు అందుకోవడంతోపాటు భజనలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంప్రదాయబద్దంగా శాస్త్రుత్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం పట్ల పలువురు ప్రశంసిస్తూ ప్రత్యేకంగా అబినందించారు.

# అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త:

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చయాలని వారు చేస్తున్న సమ్మెకు రాజాపేట మండల కేంద్రంలో గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పెన్షన్ ఐఎస్ఐ సదుపాయం కల్పించాలని కోరారు. సుప్రీం కోర్ట తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లఇక్షలు చెల్లించాలన్నారు. వేతనంలోసగరం పెన్షన్ నిర్ణయించాలని, 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు, వాలంటీర రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని,



ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారికి నిరసన ఖర్చుల నిమిత్తం కోసం రూ.10వేలను బీర్ల ఐలయ్య విరాళం అందజేశారు.

## బొందుగులలో బీర్ల ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఇటీవల మరణించిన కొత్త రుతమ్మ కుటుంబానికి గురువారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కిలోల సన్న బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దా శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు గోపవని బాలయ్య గౌడ్, కొత్త సురేష్, యూత్ కానంరగెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు విజయ్ కృష్ణ, యువజన నాయకులు పరశురాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట గ్రామం నుండి సుమారు 100 బీఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం రాజాపేట గెస్ట్ హౌస్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్‌పోచంపల్లి మండలం దేశముఖి గ్రామస్తులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా విషయం తెలుసుకున్న భువనగిరి శాసనసభ్యుడు పైళ్ళ శేఖర్‌రెడ్డి హైద్రాబాద్‌లోని సాయి సంజీవని హస్పిటల్‌కు వెళ్ళి క్షతగాత్రులను పరామర్శించి ఎవ్వరూ అధైర్యపడవద్దని, వారికి తగిన సదుపాయాలు అందించే విధంగా చూస్తానని తెలిపారు. డాక్టర్‌లను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వరనంయలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవవి, ముక్కు, గొంతు, వరిబీజము, గడ్డలు, కంతులు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలకు మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాట పోషమని పెంటయ్య, వార్డు సబ్యులు డాక్టర్లు హరి, సృష్టి, ఆవంతిక, గౌతమి, మార్కెటింగ్ సత్యనారాయణ, చేరాలు బాలకృష్ణ పాల్గొన్నారు.






## వచ్చే నెల 3న మహా ధర్నా

రాజాపేట ప్రభాతవార్త:

వచ్చే నెల 3న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని తొలి మళి విడత తెలంగాణ ఉద్యమకారుడు పుల్లంగారి సిద్దయ్య కోరారు. గురువారం ఆయన రాజాపేటలో మాట్లాడుతూ.. 1969 తెలంగాణ ఉద్యమకారుల మహా ధర్నా కార్యక్రమం హైదరాబదులోని ఇందిరా పార్క్ వద్ద ఉదయం 11 గంటల నుండి ప్రారంభం కానుందని, ఆనాటి ఉద్యమాల్లో కీలకంగా పాల్గొన్న అసలైన రాష్ట్రంలోని అన్ని జిల్లాల 69 ఉద్యమకారులు ఈ మహా ధర్నాలో పాల్గొంటున్నారని అన్నారు. భువనగిరి జిల్లాలోని 69 తెలంగాణ ఉద్యమకారులంతా 3వ తేదీన జరిగే మహధర్నా కార్యక్రమంలో తప్పక పాల్గొని డిమాండ్ల సాధన కోసం తోడ్పడాలని రాజాపేట నుండి రాష్ట్ర కార్యదర్శి పుల్లంగారి సిద్దయ్య జిల్లాలోని రాజాపేటల ఆలేరు మిగతా ప్రాంతంలోని ఉద్యమకారులంతా పాల్గొనాలని కోరారు.

## రాజాపేటలో పోస్ట్ కార్డు ఉద్యమం

రాజాపేట ప్రభాతవార్త:



టాస్క రాజాపేట ఆధ్వర్యంలో పీఎం, సీఎంలకు సీనియర్ సిటిజన్స్ వివిధ సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమం గురువారం రాజాపేటలో ప్రారంభించారు. వయో వృద్దులకు ప్రత్యేక సంక్షేమ శాఖ, మున్సిపాలిటీ, గ్రామములలో డే కేర్ సెంటర్‌ల ఏర్పాటు, ఆర్‌టీసీలో 50 శాతం రియితీపై ప్రయాణ సౌకర్యం, వైద్యాశాలలో ఉచిత ట్రీట్మెంట్, హైదరాబాద్‌లో సీనియర్ సిటిజన్స్ భవనం ఏర్పాటు, రైల్వేలో రాయితీ పునరుద్దరణ, సవరణ చట్టం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడం, ఐటి రాయితీ వంటి సమస్యలపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలను కోరుకుంటూ, పోస్టు కార్డు ఉద్యమం చేపట్టడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుల్లంగారి సిద్దయ్య, బల్ల దామోదర్, బిర్రు సుదర్శన్, డాక్టర్ జోగ జ్ఞానేందర్, ఎక్కలదేవి లక్ష్మయ్య, ఇతర టాస్క సభ్యులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీటీసీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామపంచాయతీ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని వద్ద గురువారం స్థానిక ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ ఉమారాణి దంపతులు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిరవ్హాఇంచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తడక బాలరాజ్, కోఆప్షన్ సభ్యుడు కొక్కొండ సత్తయ్య, పలుగుల లింగయ్య, గోనె శ్రీను, పలుగుల అంబరీష, బెజ్జన మైన సంజీవ, కనుక నాగరాజు, కనక జాంగిర్, దుడుక శ్రీరాములు, సింగం అశోక్, దుడుక కర్ణాకర్, సందీప్, వెంకటాచారి, భరత్, మల్లేష్, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులు అందరికి ఉండాలి

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా

మంథని - ప్రభాతవార్త

విఘ్నాలు తొలగించే వినాయకుని ఆశీస్సులు అందరిపైన ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. గురువారం మంథని పట్టణంలోని పలు వినాయక మండపాల్లోని వినాయకులను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవిధంగా భగవంతుడు అందరిని చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మంథని పట్టణంలోని మహాబల యూత్, బంబలోనాథ్ యూత్,శివాజీ సేనా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకులను దర్శించుకుని నిర్వాహకులకు విరాళాలు అందించారు. ఈ



సందర్భంగా నిర్వాహకులు నారాయణరెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వెంకటరెడ్డి, రిత్విక్,రాము, పవన్, సైనిక్, రాజు, కుమార్, తరుణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షునికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించండి

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లా అర్మూర్ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించేలా అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం తెలంగాణలోని అన్ని జిల్లాల కిసాన్‌సెల్ చైర్మన్లు పార్టీ అధిష్టానానికి వినతిపత్రాలు అందించారు. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డితో పాటు 31జిల్లాల కిసాన్‌సెల్ చైర్మన్లు పాల్గొని కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో పాటు గాంధీభవన్‌లో అందుబాటులో ఉన్న కాంగ్రెస్ పెద్దలకు వారు వినతిపత్రం



అందించారు. ఈ కార్యక్రమంలో 31జిల్లాల కిసాన్‌సెల్ చైర్మన్లు పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తేనే మంత్రికి అభివృద్ధి పనులు గుర్తుకు వస్తాయి

## ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ కటకం మృత్యుంజయం

## వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారిగా పార్టీలో చేరిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎన్నికలు వస్తేనే మంత్రి కెటిఆర్‌కు అభివృద్ధి పనులు గుర్తుకు వస్తాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎలక్షన్ ఇంచార్జీ కటకం మృత్యుంజయం ఆరోపించారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులు, అప్పర్ మానేరు ప్రాజెక్టును తమ హాయంలో నింపామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పటివరకు 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయని మంత్రి కెటిఆర్ తన బావయిన హరీష్‌రావుకు సంబంధించిన 11,12, ప్యాకేజీల ద్వారా మిషన్ కాకతీయ ద్వారా నీటిని మళ్లించుకున్నారని ఆరోపించారు. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన 9వ ప్యాకేజీని మంత్రి మర్చిపోవడం దురదృష్టకరమన్నారు. 9 ఏళ్లుగా నిధులు, నియామకాలు అని కల్లబొల్లి కబుర్లు చెబుతూ పబ్బంగడుపుతున్నారని మండిపడ్డారు. పోలీస్ ఉద్యోగాలు మినహా ఇప్పటీ వరకు రాష్ట్రంలో నిరుద్యోగులకు ఏ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, దుయ్యబట్టారు. 9ఏళ్ల కాలంలో గంభీరావుపేట-లింగన్నపేట హై లెవల్ వంతెన గుర్తుకు రానిది మరో రెండు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని తెలిసి వంతెనకు శంఖుస్థాపన చేశారన్నారు. ఇన్ని రోజులు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 118 నియోజకవర్గాలలో కేజీ టు పీజీ ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. ఒక నాయకుడి కుమారుడికి లబ్ది చేకూర్చడానికి కాంట్రాక్టర్ పనులు అప్పగించారని ఆరోపించారు. ఒక వ్యక్తికి మూడు కోట్ల రూపాయల లాభం చేకూర్చరని విమర్శించారు. అందులో చాలా వరకు పాత బిల్డింగ్‌కు మరమ్మత్తు పనులు చేశారన్నారు. రాష్ట్ర మంత్రిగా కెటిఆర్ నియోజకవర్గానికి చేసింది ఏమిలేదని గత 30 సంవత్సరాల క్రితమే పార్టీరాజం మంత్రిగా ఉండి మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి, జూనియర్ కళాశాలను మంజూరు చేశారని గుర్తుచేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల కమలాకర్, గోపగారి లక్ష్మీనారాయణగౌడ్ , లక్ష్మీపురం ప్రకాష్‌గౌడ్, శంకర్, వేషాల వెంకటి, దేవరాజ్‌గౌడ్, కుర్ల దేవరాజు, బాబు, దేవరాజు, ఎగదండి రాజేందర్‌లు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.

# కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా కర్రే ఉపేందర్ గౌడ్ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ కల్లుగీత కార్మిక సంఘం ఎన్నికలను గురువారం కో కో ఆపరేటర్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ ఆఫీసర్ దశరథ ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా కర్రే ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షునిగా నారా నాగరాజు గౌడ్, కార్యదర్శిగా నారా నర్సింహులు గౌడ్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కర్రే ఉపేందరన గౌడ్ మాట్లాడుతూ.. ఎల్ల వేళల గౌడ కులస్తులకు అండగా ఉంటానని తెలిపారు.

# మానకొండూర్‌లో రెండోరోజు ముగిసిన గణేష్ నిమజ్జనం

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ చెరువులో గణేష్ నిమజ్జనం గురువారం మధ్యాహ్నం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు తొమ్మిదిరోజులపాటు ప్రత్యేక పూజలు చేసి గణేష్ నిమజ్జనానికి డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ర్యాలీగా నిమజ్జనానికి తరలి వెళ్లారు. మానకొండూర్ చెరువులో బుధవారం సాయంత్రం నుండి మొదలైన గణేష్ నిమజ్జనం గురువారం మధ్యాహ్నం వరకు ముగిసింది. కరీంనగర్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ గణేష్ విగ్రహాలు తరలివచ్చాయి. మానకొండూరు చెరువువద్ద భారీ రెండు క్రేన్లు ఏర్పాటుచేశారు. నిమజ్జనం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మానకొండూర్ చెరువులో భారీ విగ్రహాలు 620, చిన్న విగ్రహాలు 710నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు.



# నేడు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

మంథని - ప్రభాతవార్త

మంథని సహకార సంఘం సర్వసభ్యసమావేశం 29వ తేదీ శుక్రవారం సంఘం కార్యాలయం భవనంలో నిర్వహించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం జమ ఖర్చులు, బడ్జెట్ ఇతర అంశాల పైన చర్చించి తీర్మాణించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సంఘం పాలకవర్గం సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కెటిఆర్ పర్యటన పురస్కరించుకుని నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో అఖిలపక్షం నాయకులు గురువారం మంత్రి కెటిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కెటిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో జరిగిన అవకతవకలను కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లే నేపథ్యంలో నాయకులను అరెస్టు చేయడం విచారకరమన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఎదుట డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఆందోళన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ లబ్దిదారులు గురువారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అర్హులను కాకుండా అనర్హులకు ఇండ్లు కేటాయించారని మండిపడ్డారు. తక్షణం అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామి ఇవ్వడంలో లబ్దిదారులు శాంతించి ఆందోళనను విరమించారు.

# నీటిసంపులో పడి వ్యక్తి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



అతిగా మద్యం తాగి మద్యం మత్తులో ఇంటిసమీపంలోని నీటిస ంపులో పడి మానకొండూర్ గ్రామా నికిచెందిన మండల రాజయ్య(45 )అనే వ్యక్తి మృతిచెందినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ గ్రామానికిచెందిన మండల రాజయ్య అతిగా మద్యం తాగి తాగిన మత్తులో ఇంటిసమీపంలోనే ఉన్న నీటిసంపులో పడి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఇంటికి రాకపోవడంతో బంధువులు రాజయ్య కోసం వెతుకుతుండగా నీటిసంపులో పడి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. తన భర్త గతకొంతకాలంగా మద్యానికి బానిసై అతిగా మద్యం తాగి కాలుజారి నీటిసంపుల్లో పడి మృతిచెందినట్లు మృతుని భార్య భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

# ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పూర్తి చేయాలి

**- మంత్రులకు, ఎమ్మెల్యేలకు కేసీఆర్ ఆదేశాలు,**
**రంగంలోకి దిగిన మంత్రులు**
**- నేడు రామన్నపేట మండలంలో మంత్రి హరీష్‌రావు పర్యటన**



**భువనగిరి ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపే అన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పూర్తి చేసేందుకు అధికార పార్టీ రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. నోటిఫికేషన్ అక్టోబర్ మొదటి వారంలో రానున్న కారణంగా పెండింగ్ పనులకు శ్రీకారం చుట్టడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు సుడిగాలి పర్యటన నియోజకవర్గం జరపడానికి షెడ్యూల్ తయారు చేసుకుంటున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలంఓల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోతసవాలు చేయడానికి వస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ జ్వరంతో బాధపడుతున్న నేపథ్యంలో మొదటి దఫా ప్రచార బాధ్యతలను మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు అప్పగించినట్లు తెలిసింది. దక్షిణ తెలంగాణ హరీష్ రావుకు, ఉత్తర తెలంగాణ కేటీఆర్‌లకు బాధ్యతలను ఇచ్చి ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపు మొదటి రౌండ్ కంప్లీట్ చేయాలని పార్టీ ఆదేశాల నేపథ్యంలో ఇరువురు మంత్రులు ఎమ్మెల్యేలకు తమ తమ నియోజకవర్గాలల్లో పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల



కార్యక్రామలు చేపట్టి, సభలు నిర్వహించి ఎన్నికల ప్రచార కార్యక్రమాలుగా నిర్వహించాలని ఆదేశించారు. జెమిని ఎన్నికలు ఉంటాయని, ఊహాగానాల నేపథ్యంలో ఎన్నికల ప్రచారాన్ని వాయిదా వేసుకున్న అధికార పార్టీ జెమిని ఎన్నికలు ఉండవని నమ్మకానికి వచ్చిన అనంతరం తిరిగి ప్రచారంలోకి దిగింది. ఎన్నికల షెడ్యూల్ వస్తే కోడ్ కారణంగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం జరగదు. ఈ నేపథ్యంలోనే షెడ్యూల్ వచ్చే లోపల ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని ప్రగతి భవనం నుండి ముఖ్యమంత్రి జారీ చేసిన ఆదేశాలని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు వచ్చే మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఆయా జిల్లాలోని పార్టీల నాయకుల మధ్య ఉండే విభేధాలను మరిపించి అలిగిర నాయకులను బుజ్జగించే కార్యక్రమాలను మంత్రులు చేయనున్నారు. మంత్రుల పర్యటనలను ఎమ్మెల్యే, ప్రచార కార్యక్రమలుగా మలుచుకోవడానికి సభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగే ప్రతి మంత్రి పర్యటన ఎన్నికల ప్రచార కార్యక్రమంగా జరుగనున్నది.

## నేడు దేవరకొండలో మంత్రి సత్యవతి పర్యటన



**దేవరకొండ, 28 సెప్టెంబర్, ప్రభాతవార్త :** దేవరకొండ నియోజకవర్గంలో శుక్రవారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. ఉదయం దేవరకొండ చేరుకుని మంత్రి కొండమల్లేపల్లి మండలం కేశ తండాలో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, చెన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల భవనం ప్రారంభోత్సవం, అదేవిదంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, దేవరకొండ మండలంలోని కొమ్మేపల్లి గ్రామంలో గిరిజన గురుకుల బాలుర పాఠశాల భవనం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం కొండ భీమనపల్లి పరిధిలో గల పెంచికల్ పహాడ్‌లో గిరిజన యువకేంద్ర భవనం ప్రారంభోత్సవం, పట్టణంలోని సాయిబాబా గుడివద్ద బిటిరోడ్డుపనులకు శంకుస్థాపన, గిరిజన భవనం ప్రారంభించి అనంతరం సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తెలిపారు.

# తెలంగాణ ఐక్యతా స్ఫూర్తి కొండా లక్ష్మణ్‌బాపూజీ

**-బీసీ కమీషన్ చైర్మన్ కృష్ణమోహన్, సినీ నటి పూనం కౌం**

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ జాతిపితగా పిలువబడే ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ జీవితానికి సంబంధించిన అనేక కోణాలను ఆవిష్కృతం చేస్తూ రూపొందించిన యూనిటీ చిత్రాన్ని బుదవారం సాయంత్రం చిత్ర నిర్మాత చిరందాస్ ధనంజయబాపూజీ జయంతి సందర్భంగా హైద్రాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రదర్శించారు. ఆచార్య కొండా లక్ష్మన్ జీవితం అందరికి ఆదర్శమని, ఆయన సేవలను తెలంగాణ ప్రజలు గుర్తుంచుకున్న తీరు అబ్బురమని తెలంగాణ బీసీ కమీషన్ చైర్మన్ వకులభరణం కృష్ణమోహన్ అన్నారు. సినీ నటి పూనం కౌర్ మాట్లాడుతూ .. చిత్ర దర్శకులు బడుగు విజయకుమార్ ప్రతిభాపాఠశాలను కొనియాడారు. చిత్ర నిర్మాత చిరందాస్ ధనుంజయ ప్రయత్నాన్ని అభినందించారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ .. ఈ డ్యాకుమెంటరీ చిత్రం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధిస్తుందని తెలిపారు. కాగా ఈ చిత్రాన్ని మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్ర దర్శకుడు బడుగు విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా విచ్చేసిన తెలంగాణ బీసీ కమీషన్ చైర్మన్ వకులభరనం కృష్ణమోహన్, పాశం యాదగిరి, విమలక్క, సినీ నటి పూనంకౌర్, నటులు రోషంబాలు, పూర్వ ఎమ్మెల్యే ఎన్నాల శ్రీరాములు,



గుజ్జ సత్యం, ఏర్రమాధ వెంకన్న, మచ్చ సుధాకర్, రాపోలు జ్ఞానేశ్వర్, గోసిక యాదగిరి, గుండేటి శ్రీధర్, గజం గురునాథం, గడ్డం వెంకటేష్, రాంనర్స య్య, తదితరులు బాపూజీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. చిత్ర యూనిట్ నటులు మైమే మధు, మాస్టర్ భాను, కెమెరా మహేష్, దుడుపలా, వాయిస్ ఓవర్ ఆర్‌సీయం రాజు, ఎడిటర్స్ రాఉ, చెన్నూరి సతీష్‌చారి, పెయింటింగ్స్ కురెళ్ళ శ్రీనివాస్, చిలువేరు మృత్యుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నేడు నకిరేకల్‌కు రాష్ట్ర ఆర్థిక ఆర్థికశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రాక సందర్భంగా నిర్వహించే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను బహిరంగ సభ కోసం స్థానిక మినీ స్టేడియంలో ఏర్పాట్లను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు.

## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు



**తుంగతుర్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

నేడు తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పర్యటించనున్న నేపథ్యంలో మండలకేంద్రంలో సుమారు రూ.44 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం మంత్రి పాల్గొననున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు గురువారం పరిశీలించారు. హెలిపాడ్ ఏర్పాటుతోపాటు ఆయా కార్యక్రమాలకు సంబందించిన అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా అధికారులందరు తమకు కేటాయించిన పనులను సమర్ధవంతంగా చేయాలనా న్నరు. కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఎంహెచ్ఓ హర్షవర్ధన్, తుంగతుర్తి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్‌కుమార్, డిసిహెచ్ఎస్ డా.వెంకటేశ్వర్లు, ఎంపిడివో భీమ్‌సింగ్‌నాయక్ పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన : కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నేడు రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి టి. హరీష్ రావు జిల్లాలో కట్టంగూర్ మండలం చెరువు అన్నారం, నకిరేకల్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1 గంటలకు కట్టంగూర్ మండలం చెరువు అన్నారం గ్రామం సమీపంలో అయిటిపాముల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేస్తారని నకిరేకల్ పట్టణంలో మధ్యాహ్నం 1.15 గంటలకు గ్రంథాలయ భవనం ప్రారంభం, మధ్యాహ్నం 1.30 గంటలకు ట్రెజరీ కార్యాలయానికి ప్రారంభోత్సవం, 1.45 గంటలకు డిగ్రీ కళాశాల భవనం నిర్మాణంకు శంకుస్థాపన చేస్తారని మధ్యాహ్నం పట్టణంలో మినీ స్టేడియంలో పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

